

2లో...

## సీపీఐ సీనియర్ నేత పువ్వాడను పరామర్శించిన మంత్రి కేటీఆర్

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్


సా॥ 06 : 34

సహర్

ఉ॥ 04 : 36




# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

బుధవారం 12, ఏప్రిల్ 2023 16 పేజీలు




బజారున పడ్డ "మిషన్ భగీరథ" ల్యాబ్ సిబ్బంది

రాష్ట్ర వ్యాప్తంగా 320 మందికి రూ.7 కోట్లకుపైగా బకాయిలు

వివరాలు 2లో..

## జీతాలు రాక అల్లాడుతున్న..

# కుటుంబాలు

**సత్తుపల్లి, ప్రభాతవార్త:** గ్రామాలలోని తాగునీటి నాణ్యతా ప్రమాణాలను గుర్తించి ఫలితాలు ఇచ్చేటువంటి ల్యాబ్ సిబ్బందికి ఏడాది కాలానికి పైగా జీతాలు రాక కుటుంబ పోషణ గడవక రోడ్డున పడ్డ దుస్థితి నెలకొంది. గ్రామీణ నీటి సరఫరా శాఖలో పనిచేస్తున్న ల్యాబ్ సిబ్బంది తెలంగాణ ప్రభుత్వం వచ్చిన దగ్గరి నుంచి వీరందరికీ మిషన్ భగీరథ కింద చేర్చుకున్నారు. నీటిని పరీక్షించే ఈ ప్రయోగశాలలో పనిచేసే సిబ్బందిని ప్రభుత్వం ఔట్ సోర్సింగ్ పద్ధతిలో చేర్చుకోని ఏళ్ల తరబడి గౌరవ వేతనంతో చాకిరీ చేయించుకుంటుందే తప్ప వీరి ఉద్యోగాలు మాత్రం పర్మినెంట్ చేయడం లేదు. కనీసం నెల నెలా ఇచ్చే గౌరవ వేతనం కూడా ఏడాది కాలం నుంచి ప్రభుత్వం ఇవ్వడం లేదని ల్యాబ్ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జీతాలు రావడం లేదని, అధికారుల దృష్టికి తీసుకెళ్తుంటే మమ్మల్ని చిన్న చూపు చూస్తూ మా సమస్యను పరిష్కరించే నాధులే లేరని, చేస్తే చేయండి లేదంటే మానేయ్ అని అధికారుల నుంచి సమాధానం వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకొక్క సబ్ డివిజన్‌లో 4 సిబ్బంది చొప్పున డివిజన్ స్థాయి కార్యాలయంలో 6 మంది

## హడలెత్తిస్తున్న..

# కుక్కలు



ప్రభాతవార్త-అశ్వారావుపేట

వీధికుక్కల సమస్య తీవ్రమవుతున్నది. ఈమధ్య అవి అనేకచోట్ల బతికున్న మనుషుల్నే పీక్కుతింటున్నాయి. పసిమొగ్గల శరీరాల్ని చీల్చిఛండాడుతున్నాయి. ఇది ఏ ఒక్క ప్రాంతానికో పరిమితమైన సమస్య కాదు. అన్నిచోట్లా ప్రజల సాధారణ జీవనానికి ఈ మందలు ఆటంకంగా మారాయి. బయట కాలు పెడితే చాలు అవేం చేస్తాయో.,ఏ క్షణాన వాటి ఆగ్రహానికి బలికావాలో అనే ఆందోళనే అంతటాను. గ్రామ పంచాయతీలు మొదలు మహా కార్పొరేషన్ల దాకా.,ఇది వరకు స్ట్రీట్‌డాగ్స్‌ని నియంత్రించేందుకు రకరకాల విధానాలు అవలంబించేవారు.

2 లో..

ప్రతీ కాలనీల్లో మందలకు మందలు

చంపడానికి చట్టం ఒప్పుకోదు

"సుప్రీం" తీర్పు అన్నిచోట్లా వీలుకాదు

మరి ఈ సమస్యకు పరిష్కారమేలా

వాటి క్రూరత్వానికి బలికావడమేనా





## ఆదివాసీ గ్రామాలపై ఏరియల్ కూంబింగ్..

# సిగ్గుచేటు



-మైనింగ్ కోసమే ఆదివాసీలపై దాడులు

-ఆదివాసీలపై జరుగుతున్న బాంబు దాడులను తీవ్రంగా ఖండించండి

-సీపీఐ (మావోయిస్టు) డివిజన్ కార్యదర్శి ఆజాద్

చర్ల, ప్రభాతవార్త :

మావోయిస్టు పార్టీని నిర్మూలించే లక్ష్యంతో అమిత్‌షా నాయకత్వంలోని మనువాద బిజేపీ ప్రభుత్వం ఆపరేషన్ ప్రహార్‌ను మొదలు పెట్టి 5 సంవత్సరాలు కావస్తుందని, ఈ ఐదు సంవత్సరాలలో ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో అనేక దాడులకు పాల్పడిందని మావోయిస్టు పార్టీ నాయకత్వంలోని ప్రజలు, పీఎల్జీఏ బలగాలు ఈ దాడులను తిప్పికొడుతూ గట్టి సమాధానం ఇస్తూ వస్తున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) భద్రాద్రికొత్తగూడెం - అల్లూరిసీతారామరాజు డివిజన్ కార్యదర్శి ఆజాద్ మంగళవారం పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు.

2లో...

### ఖమ్మం జిల్లా మెడికల్ కళాశాలపై..

## లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ను విడుదల చేసిన నేషనల్ మెడికల్ కమిషన్

-ఖమ్మం జిల్లా ప్రజల కల సాకారం

- ఈ విద్యా సంవత్సరం నుండే కళాశాల తరగతులు

-ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్‌రావుకు నా కృతజ్ఞతలు

-రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, ప్రభాతవార్త

ఖమ్మం జిల్లాకు మెడికల్ కళాశాల ఏర్పాటుతో జిల్లా ప్రజల కల సాకారం చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్‌రావులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం 2023-24 నుండే ప్రభుత్వం మెడికల్ కళాశాల తరగతులను నిర్వహించేందుకు 100 సీట్లతో



2లో...



16లో...

## పది పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



## ప్రగళ్ళపల్లి ప్రయత్నాలు ఫలించేనా ..?

-చెంతనే గోదావరి ఉన్నా..

బీడుగా మారిన ఆదివాసీ భూములు

-ప్రగళ్లపల్లి లిఫ్ట్ పునరుద్ధరణ పనులకు రైతు శ్రీనివాసరాజు భగీరథ ప్రయత్నాలు

-ప్రగళ్లపల్లి పునఃరుద్ధరిస్తే 29వేల ఎకరాలకు సాగునీరు

-ప్రగళ్లపల్లి పునఃరుద్ధరణతో ఏజెన్సీ సస్యశ్యామలం

-గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లిన రైతు శ్రీనివాసరాజు

8లో...

# ఏడాది నుండి జీతాలు రాక అల్లాడుతున్న కుటుంబాలు

(మొదటి పేజీ తరువాయి..)

చొప్పున ఇలా రాష్ట్ర వ్యాప్తంగా 75 ప్రయోగశాలలో 320 మంది తాత్కాలిక ప్రాతిపదికన పనిచేస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఐదు సబ్ డివిజన్లు సత్తుపల్లి,మధిర, అశ్వారావుపేట, మణుగూరు, భద్రాచలంలో సబ్ డివిజన్లో 20 మంది చొప్పున ఖమ్మం , కొత్తగూడెం జిల్లా కేంద్రాలలోని డివిజన్‌లలో 12 మంది చొప్పున మొత్తం ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 32 మంది ల్యాబ్‌లలో పనిచేస్తున్నారు. వీరందరికీ ఏడాది కాలం నుంచి ప్రభుత్వం జీతాలు చెల్లించకుండా ఉండేసరికి అప్పుల పాలై కుటుంబాలు గడవక, పిల్లలతో పస్తులుండాల్సి వస్తుందని సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. నెల నెలా జీతాలు వస్తేనే చేసిన అప్పులు తీరడం లేదు. ఏడాది నుంచి జీతాలు రాకపోతే వారి జీవితాలు ఎలా ఉంటాయో వర్ణనాతీతం.

**రాష్ట్రంలో 360 మందికి రూ. 7.50 కోట్లు బకాయిలు !**

రాష్ట్రంలో మిషన్ భగీరథ పథకం కింద ప్రయోగశాలలో పనిచేస్తున్న 360 తాత్కాలిక మందికి ఏడాది కాలం పాటు 7.50 కోట్ల జీతాల రూపేనా రావాల్సి ఉందని ఇట్టి జీతాలు రాకపోయినప్పటికీ నీటి నాణ్యతా ప్రమాణాలపై నిత్యం నీటిని పరీక్షిస్తూనే జీవితాలు గడుపుతున్నారు. గ్రామాలలోని పాఠశాలలో,అంగన్‌వాడీలు, ఆరోగ్య కేంద్రాలలో నీటి నమూనాలు క్లోరైడ్, సల్ఫేట్, నైట్రేట్, ఐరన్, బాక్టీరియా తదితర పరీక్షలు చేస్తుంటారు. రాష్ట్ర స్థాయిలో ఒక ల్యాబ్, పాత జిల్లా కేంద్రాలలో 9 డివిజన్ స్థాయి కేంద్రాలు పనిచేస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 75 ప్రయోగశాలలో 360 మంది తాత్కాలిక ఉద్యోగులుగా గౌరవ వేతనాలతో పనిచేస్తున్నారు. ల్యాబ్ కెమిస్ట్, మైక్రో బయాలజిస్ట్, హెల్పర్, ఫీల్డ్ అసిస్టెంట్, ల్యాబ్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్‌తో కలిపి మొత్తం ఆరుగురు చొప్పున 10 పాత జిల్లా కేంద్రాలలో ల్యాబ్‌లలో పనిచేస్తున్నారు. మిగిలిన 64 కేంద్రాలలో ల్యాబ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్ల మినహా నలుగురు సిబ్బంది చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 360 మంది తాత్కాలిక బృతిపై విధులు నిర్వహిస్తున్నారు. వీరందరిపై పాత జిల్లా కేంద్రానికి ఒక కన్సల్టెంట్ చొప్పున ఉంటారు. వీరికి ల్యాబ్ అసిస్టెంట్‌కి, మైక్రో బయాలజిస్ట్‌కి నెలకు రూ. 22,500 గౌరవ వేతనం చొప్పున, హెల్పర్‌కు రూ. 15,500 చొప్పన, ఫీల్డ్ అసిస్టెంట్‌కు రూ. 17,500 చొప్పున గౌరవ వేతనం కేటాయించారు. వీరందరికీ ఏడాది నుంచి జీతాలు రాకపోయినప్పటికీ గ్రామాలలో ప్రతి నెల నీటి నమూనాలు మాత్రం సేకరించి రిపోర్ట్ పంపాల్సిందేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 360 మందికి రూ. 7.50 లక్షల మేర ప్రభుత్వం వేతనాలు చెల్లించాల్సి ఉందని అధికారులు ఎవరూ మా బాధలు పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఏడాది నుంచి రావాల్సిన బకాయిలు ఇప్పించాలని ల్యాబ్ సిబ్బంది వేడుకుంటున్నారు.

# హడలెత్తిస్తున్న కుక్కలు

(మొదటి పేజీ తరువాయి..)

విషమిచ్చి చంపేయడం.,వ్యానులు తెచ్చి వాటిని పట్టి ఇతర ప్రాంతాలకు తరలించేసి, ప్రజలకు ఊరట కలిగించడం వంటి చర్యలుండేవి. ఐతే జంతు రక్షణ కోసం మన రాజ్యాంగమే బాసటగా నిలవడం.,అనేక ఏనిమల్ ప్రొటెక్షన్ సొసైటీలు ఈ చట్టాల అమలుకోసం గట్టిగా నిలబడటం వంటి కారణాల నేపధ్యంలో, వీధి కుక్కల నిర్మూలన ఇప్పుడు యావత్‌సమాజానికి పెను ప్రమాదమై కూర్చుంది. తెల్లవార్లూ వాటి అరుపులు, చిన్నపిల్లలు బయట తిరిగే పరిస్థితి లేకపోగా., ఆవరణ గేట్లు పొరపాటున తీసి ఉంటే నేరుగా ఇంట్లోకే ప్రవేశించి, దౌర్జన్యాలకు పాల్పడటం పరిపాటయింది. వాటి పునరుత్పత్తి విపరీతంగా పెరిగి.,కాలనీల్లో అనేక సమస్యలకు కారణమవుతున్నది. "రాబీస్" వ్యాధి రాకుండా వాటికి టీకాలు వేయించే పరిస్థితి లేదు. అందుకని ప్రజలు మరింత భయంగా కాలం గడుపుతున్నారు. చంపడానికి చట్టాలు అంగీకరించవు. ఇంతరత్రా అనేక నిర్మూలనా మార్గాలున్నా.,పంచాయతీలో మున్సిపాలిటీలో ఆ బాధ్యత చేపట్టాలి. అందుకు వారివద్ద చాలినంత నిధులుండాలి. ఉన్నా పాలకమండళ్ళకు చిత్తశుద్ధి కూడా అనివార్యం. కొన్నిచోట్ల ఇలాంటి చర్యలు చేపడతారు మరికొన్నిచోట్ల పట్టించుకోరు. ఇలాంటి ప్రమాదకర పరిస్థితుల్లో మరి ఈ సమస్యకు పరిష్కారమేమిటో చర్చిద్దాం.

**చంపడానికి చట్టం ఒప్పుకోదు :**

ప్రివెన్షన్ ఆఫ్ క్రుయాలిటీ టు ఏనిమల్స్ ఏక్ట్ (పిసిఎ-సెక్షన్ 11(1)-1960 (అండర్ సెక్షన్-30) కింద ఈ వీధి కుక్కల సంరక్షణ అనివార్యమవుతున్నది. వాటిని చంపకూడదు సరికదా., గాయపరిచి అంగవైకల్యానికి కారకులం కాకూడదు. సంతానాభివృద్ధిని కూడా అడ్డుకోరాదు. బర్త్‌కంట్రోల్ ఆపరేషన్లు నయింతం నిషిద్ధం. ఇంకోటేమంటే అవి జన్మించిన చోట్లనుంచి ఇతర ప్రాంతాలకు కూడా తరలించకూడదన్నారు అందులో. నాల్గు మాసాల వయసున్న కుక్కలకు క్రిమిరహిత చికిత్స (స్టెరిలైజ్) చేసి తిరిగి వాటి స్వస్థలాలకు చేర్చాలి. వాటిని ఏరూపంలో హింసించినా.,బానిసలుగా వాడుకున్నా.,చంపినా 1860 ఇండియన్ పీనల్‌కోడ్ లోని సెక్షన్లు 428, 429,ఆర్టికల్ 51ఎ కింద జైలుశిక్ష విధిస్తారు. కాబట్టి ఎవ్వరూ ఏం చేయడానికి వీల్లేదు.

**సుప్రీంకోర్టు చూపిన మార్గం :**

స్వాతిసుధీర్‌చంద్రఛటర్జీ వర్సెస్ మరో 69మంది ప్రతివాదుల మధ్య స్పెషల్‌లీవ్ పిటిషన్ (సివిల్) డైరీ నెంబర్స్ 35287/2022., ఎస్ఎల్‌పి (సి) 35322/2022.,20845/2022 ల ద్వారా దేశ అత్యున్నత న్యాయస్థానం ఒక పరిష్కారం చూపింది. తర్జన భర్జనలు.,పూర్వపు ముంబై హైకోర్టు (నాగపూర్) తీర్పులపై వాదోపవాదాల అనంతరం గౌరవ జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ జెకె.మహేశ్వరిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం వీధికుక్కల సమస్యకు ఒక మార్గాన్ని చూపింది. ఎవరైతే జంతు ప్రేమికులుంటారో.,వారు వీటిని దత్తత తీసుకుని, వాటి ఆహారం, ఆరోగ్యం, మెరుగైన నివాసం వంటి సదుపాయాలు అందించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఇందుకయ్యే ఖర్చుల విషయంలో ఆయా మున్సిపాలిటీలు-గ్రామ పంచాయతీలు ముందుకు వచ్చి, జంతుసంరక్షణ బాధ్యతలు చేపట్టేందుకు అంగీకరించే వ్యక్తులు లేదా సంస్థలను గుర్తించి వాటితో సమన్వయం చేసుకుంటూ.,సాధారణ జనజీవనానికి ఆటంకం కలుగకుండా చూడాలని చెప్పారు. వాటి ఆహార విషయంలోకూడా ఔత్సాహిక సంస్థలు, వ్యక్తులతో స్థానిక సంస్థల అధికారులు సంయుక్తంగా ఒక కార్యాచరణ రూపొందించుకుని, వీధికుక్కల క్రూరత్వం, అరుపులతో ఏర్పడే సౌండ్‌పొల్యూషన్స్, నుంచి ప్రజలను కాపాడాలని తీర్పులో స్పష్టం చేశారు. ఐతే దేశంలోని ప్రతీ ప్రాంతంలోనూ ఇలా జంతు ప్రేమికులూ.,స్థానిక సంస్థల అధికారులూ కలిసి మెలిసి కాట్లకుక్కల సమస్యకు ఈ తీర్పులో చెప్పినట్లుగా పరిష్కారం చూపగలరా అంటే, సాధ్యం కాదుకదా. మరి మనకు మరో దారేది ? ఏదో ఒకటి చేసి మాత్రం ప్రతీచోటా ఆయా మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు, కుక్కల బారినుంచి ప్రజలను కాపాడటం అత్యవసరం.

# కరకట్ట నిర్మాణ పనులపై స్పష్టత ఇచ్చేంత వరకు సర్వే చేపట్టవద్దు

## -సర్వే పనులను అడ్డుకున్న రైతులు



చర్ల ప్రభాతవార్త:

సీతమ్మసాగర్ ప్రాజెక్ట్, కరకట్టల నిర్మాణ పనులకు సంబంధించి స్పష్టమైన సమాచారం ఇచ్చేంతవరకు సర్వే పనులు చేపట్టవద్దంటూ రెండో విడత భూసేకరణలో భాగంగా సర్వే చేసేందుకు వచ్చిన అధికారులను మంగళవారం కుదునూరులో రైతులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. ఇప్పటికే ఒక దపా భూములు కోల్పోయి తీవ్రంగా నష్టపోయామని, మళ్లీ సర్వే పేరుతో ఉన్న భూములను కూడా లాక్కోవాలని చూస్తున్నారని, ఉన్న కొద్దిపాటి భూములను కూడా లాక్కుంటే తామెలా బ్రతకాలంటే ఈ సందర్భంగా రైతులు అధికారులను నిలదీశారు. ప్రాజెక్టు డిజైన్లు బయట పెట్టే విషయంలో ప్రభుత్వం, అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని రైతులు మండిపడ్డారు. మొదటి విడతలో భూములన్ని లాక్కోగా రెండో విడతలో ఉన్న అరకొర భూములను కూడా లాక్కోవాలని చూస్తున్నారని ఇది ఎంత మాత్రం సరైనది కాదని రైతులు అధికారులతో వాదనకు దిగారు. గ్రామం చుట్టూ వరద కట్టలు కడుతున్నారని, ఈ క్రమంలో లాక్కున్న భూములలో 20 నుంచి 25 అడుగుల లోతు తవ్వి మట్టిని తీసి వేరే ప్రాంతానికి తరలిస్తున్నారని, ఇదేమిటని ప్రశ్నిస్తే మీకు పరిహారం ఇచ్చాం. ఈ భూములతో ఇక మీకు సంబంధం లేదంటూ అధికారులు సమాధానం ఇస్తున్నారని రైతులు ఈ సందర్భంగా వాపోయారు. ఈ విషయంలో అధికారులు ఏ విధమైన క్లారిటీ ఇవ్వడం లేదని గ్రామస్తులు వాపోయారు. మొదటి విడతలో తీసుకున్న భూము లకు సంబంధించి కొందరికి ఇంతవరకు పరిహారం చెల్లించలేదని రైతులు ఆరోపించారు. కరకట్ట నిర్మా ణానికి సంబంధించి స్పష్టత ఇచ్చేంత వరకు సర్వే పను లు సాగనివ్వమంటూ రైతులు కరాకండిగా చెప్పడంతో సర్వే అధికారులు వెనుదిరిగారు. రైతుల పక్షాన టీపీసీసీ సభ్యులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లపు దుర్గాప్రసాద్ నిలిచారు.

# ఖమ్మం జిల్లా మెడికల్ కళాశాలపై లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ను విడుదల చేసిన నేషనల్ మెడికల్ కమిషన్

నేషనల్ మెడికల్ కమిషన్ లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ను విడుదల చేసింది. దీనికి అంగీకారం తెలుపుతూ వారం రోజుల లోపల పూర్తి స్థాయిలో అన్ని అనుమతులతో ఖమ్మం మెడికల్ కళాశాల ప్రారంభం కానుంది. ఈ విద్యా సంవత్సరం నుండే తరగతులు ప్రారంభం కానున్న సందర్భంగా వైద్య విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపు తున్నట్లు మంత్రి తెలిపారు.

# ఆదివాసీ గ్రామాలపై ఏరియల్ బాంబింగ్ సిగ్గులేటు

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సంవత్సరం జనవరి 11న మా పార్టీ నాయకుడు గెరిల్లా యోధుడు ఇడ్మాను అంతమొందించే లక్ష్యంతో డ్రోన్ దాడికి దిగారని, ఇడ్మా హతం అని మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలు చంకలు గుద్దుకున్నాయని, కేంద్ర ప్రభుత్వం తన పలుకుబడిని ఉపయోగించి మీడియాలో గట్టిగా ప్రచారం చేసిందని, ప్రజలు పార్టీకి అండగా ఉన్నంత కాలం ఏ పోలీసులు ఏ ప్రభుత్వం మా పార్టీని ఏమి చేయలేరని పేర్కొన్నారు. ఇలాంటి దాడులను పార్టీ నాయకత్వంలోని పీఎల్జీఏ దీటుగా ఎదుర్కొని గట్టిగా బుద్ధి చెప్పిందన్నారు. 2023 జనవరి దాడి ఇంకా మర్చిపోక ముందే ఏప్రిల్ 7న మళ్ళీ తెల్లవారుజాము నుండే ఏరియల్ బాంబింగ్ చేశారని, దక్షిణ బస్తర్‌లో పామేడ్ ప్రాంతంలోని భట్టిగూడ, కావుర్‌గట్ట, మీనగట్ట, జబ్బగట్ట గ్రామాలలో, పొలాలు, గడ్డివాములు, అడవులు, పర్వతాలను లక్ష్యంగా చేసుకుని డ్రోన్లు, హెలికాప్టర్లు ఉదయం 6 గంటల నుండి భీకర బాంబు దాడులు, కాల్పులు జరిగాయని, ప్రస్తుతం బస్తర్ ప్రాంతంలో ఇప్పపూలు, ఇప్ప గింజలు కోసం ప్రజలు ఎక్కువగా అడవులు, తమ పంట పొలాల్లో పగలు, రాత్రి అక్కడే గడుపుతారని, ఈ దాడులతో సామాన్య ప్రజానీకం ఆదివాసీలు భయంతో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారని తెలిపారు. నీరు - అడవి - భూమి విలువైన ఖనిజ సంపదతో పాటు ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలు కాపాడేందుకు మా పార్టీ నిర్విరామంగా శ్రమిస్తుందని, ఈ దాడులకు వ్యతిరేకంగా ఇక్కడి ప్రజలు తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్నారని, ప్రజలపై రాజ్యాంగ విరుద్ధమైన గాలిపులను, బాంబు దాడులను తీవ్రంగా ఖండించాలని పిలుపునిస్తున్నామన్నారు. అడుగడుగునా ఏర్పాటు చేసిన కేంద్ర సాయుధ బలగాలను వెంటనే ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తున్నామని సంపద కాజేసేందుకు పాలకులు కార్పొరేట్ కంపెనీలకు మధ్య వర్తులుగా మారడాన్ని ఖండించాలని, బస్తర్ ఆదివాసీ గ్రామాలపై జరుగుతున్న దాడులను భారతీయులందరూ ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిస్తున్నామన్నారు. సమాధాన్ ప్రహార్ దాడులను ఖండించండి .. దేశ ప్రజలపై వైమానిక దాడులు చేయడం హేయమైన చర్య .. ప్రజలారా మేల్కొనండి .. దేశ సంపదను కాపాడుకునేందుకు పోరాటాలు చేయండి .. గ్రీన్ హంట్‌కు వ్యతిరేకంగా పోరాడండి .. దండకారణ్యంలో ఏర్పాటు చేసిన సైన్యాన్ని తక్షణమే ఉపసంహరించాలి .. ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం వర్ధిల్లాలి అంటూ నినాదాలు లిఖించారు.

# సీనియర్ నేత పువ్వాడను పరామర్శించిన మంత్రి కేటీఆర్

ఖమ్మం, ప్రభాతవార్త :

గత రెండు వారాలుగా అస్వస్థతకు గురై హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సిపిఐ జాతీయ నాయకులు, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తండ్రి పువ్వాడ నాగేశ్వరరావును ఐటి, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ మంగళవారం పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మంత్రి కేటీఆర్‌ని చూసి పువ్వాడ నాగేశ్వరరావు భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం పువ్వాడ నాగేశ్వరరావు ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి అందిస్తున్న చికిత్స వివరాలను మంత్రి కేటీఆర్‌కు వైద్యులు క్షుణ్ణంగా వివరించారు. మంత్రి కేటీఆర్ వెంట గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఉన్నారు.

# అభయలో అరుదైన శస్త్ర చికిత్స

ఖమ్మం, ప్రభాతవార్త :



ఖమ్మం నగరంలో అభయ ఆసుపత్రి నందు అరుదైన శస్త్ర చికిత్సను డాక్టర్ మహబూబ్ భాషా నిర్వహించారని ఆసుపత్రి సీఈఓ డాక్టర్ ఎం.ఎ కరీం తెలిపారు. ఈ శస్త్ర చికిత్సకు సుమారు 3 గంటల సమయం పట్టిందని ఐదుగురు సభ్యులతో కలిసి ఈ ఆపరేషన్ నిర్వహించి నట్టు వైద్యులు మహబూబ్ భాషా తెలిపారు. వివరాల్లోకి వెళ్తే సూర్యాపేట జిల్లా మిడతనపల్లి గ్రామానికి చెందిన బంటు ప్రమీల (60) సంవత్సరాలు గత కొంతకాలంగా కడుపు నొప్పితో బాధపడుతూ ఖమ్మం, సూర్యాపేట హైదరాబాద్ నగరాలలో అనేక ఆసుపత్రులకు తిరిగినా లాభం లేకపోయింది. దీంతో తీవ్రమైన కడుపు నొప్పితో ఈ ఆదివారం అభయ ఆసుపత్రిలో అడ్మిట్ అవ్వగా వైద్య పరీక్షల నిమిత్తం కడుపులో చాలా వరకు గడ్డను గుర్తించారు వైద్యులు. దీంతో వెంటనే ఆపరేషన్ చేయాలని ప్రమీల కుటుంబ సభ్యులకు తెలుపగా వారు ఆపరేషన్ చేయాలని వైద్యులను కోరారు. దీంతో వైద్యులు మహబూబ్ భాషా 3 గంటల పాటు శ్రమించి శస్త్ర చికిత్స నిర్వహించి కడుపులో ఉన్న 8 కిలోల గడ్డను తొలగించారు. ఇప్పుడు ప్రమీల ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. అయితే హైదరాబాద్ వంటి మహానగరాల్లో లభించే నాణ్యమైన వైద్య సదుపాయాలు మన ఖమ్మం నగరంలో లభిస్తాయని అభయ ఆసుపత్రి సీఈఓ ఎమ్.ఎ కరీం తెలిపారు.

# పొంగులేటికి మద్దతుగా రాజీనామాలు

*- 300కుటుంబాలు బిఆర్ఎస్‌కు గుడ్‌బై - ఇప్పటి వరకు ఒక లెక్క - ఇప్పటి నుండి ఒక లెక్క..: జారె*

*దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :*

ఇప్పటివరకు అధికార బిఆర్ఎస్‌లోనే కొనసాగుతూ, పార్టీనియమ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలతో ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని సోమవారం పార్టీ అధిష్టానం పార్టీ నుండి బహిష్కరించినట్లు వచ్చిన వార్తా కధనాలకు స్థానిక అశ్వారావుపేట నియోజకవర్గ పొంగులేటి నాయకులు జారె ఆదినారాయణ మంగళవారం స్పందించారు. ఈ మేరకు పట్టణంలోని పొంగులేటి క్యాంపుకార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 మొట్టమొదటి టిఆర్ఎస్ అభ్యర్థిగా అశ్వారావుపేట నియోజకవర్గానికి ఆనాడు గిరిజన అభ్యర్థి కోసం పరిశీలిస్తుండగా, అప్పటివరకు వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నేను ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయ ప్రవేశం చేయడం జరిగిందన్నారు. ఆనాటి నుండి 2023 జనవరి వరకు టిఆర్ఎస్ కు ఎన్నో సేవలు చేశానని, ఐనప్పటికీ తనను ఓ రాజకీయ వ్యక్తిగా కాకపోయినా, కనీసం సామాన్య కార్యకర్తగా కూడా పార్టీ అధిష్టానం గుర్తింపు ఇవ్వలేదని మనోవేధన చెందారు. తదనంతరం ఖమ్మం



మాజీ యంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భరోసాతో మళ్ళీ రాజకీయ ఆశలు చిగురించడంతో ఆయనతోపాటుగా తనకు సరైన విలువను ఇస్తూ ,ఎక్కడాకూడా తనకు గౌరవం తగ్గకుండా వెన్నంటి పెట్టుకుంటున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. కొందరి రాజకీయాల స్వార్ధం కోసం నాణ్యత కలిగిన, ప్రజాధరణ కలిగిన మంచి రాజకీయ నాయకుడిని నేటి బిఆర్ఎస్ వదులుకోవడమంటే తాను తీసుకున్నగోతిలో తానే పడ్డట్టుగా బిఆర్యస్ వ్యవహార శైలి ఉందన్నారు. ఏదిఏమైనా రావణాసురిడి చెర నుండి శ్రీరాముడ్ని వదిలేసినట్లు మా నాయకుడికి నిబంధనల బంధాలు తెంచుకొని స్వేచ్ఛా నాయకుడిగా నేటి నుండి ప్రజాక్షేత్రంలోకి చొచ్చుకుపోయేందుకు దిశా నిర్ధేశం చేశారని ఎద్దేవా చేశారు. పొంగులేటికి జరిగిన అన్యాయాన్ని ఖండిస్తూ ,తనకు మనోధైర్యాన్ని కల్పించడానికే మా వంతు ఉడతాభక్తిగా మా పార్టీ సభ్యత్వాలకు రాజీనామాలు చేయడం జరిగిందన్నారు. మండలంలో నా ద్వారా రాజీనామాల క్రొత్త అధ్యయనం ప్రారంభించామని ,నేటటి నుండి అన్ని మండలాలల్లో వరుసగా మీడియా సమవేశాలు జరిపి పొంగులేటి అభిమానుల ఆధరణ పొందుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేగాకుండా ఎందరో ప్రజా ప్రతినిధులు పొంగులేటితో కలిసి రావడానికి సిద్దంగా ఉన్నారని,వారిని ఏ రాజకీయ శక్తులు ఆపలేరని అన్నారు. ఇప్పటిదాకా ఒక లెక్క, ఇప్పటి నుండి మరొక లెక్కగా పొంగులేటి అభిమానుల రాజకీయ పురోగమనం ఉంటుందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక పోయినా, సంక్షేమ పధకాలలో అవినీతి అక్రమాలు జరిగినా పొంగులేటి దళం అక్కడ అనునిత్యం ప్రజల పక్షాన గళం విప్పుతుందనేది వాస్తవమని అన్నారు. కార్యక్రమంలో యంపిటిసిలు, మాజజీ యంపిటిసిలు, సర్పంచ్‌లు , క్రియాశీలక యువజన కార్యకర్తలు, సీనియర్ నాయకులు విబిన్న వర్గాలకు చెందిన అసమ్మతి నాయకులు రాజీనామాలు చేసిన వారిలో ఉన్నారు.

## గుండెపోటుతో ఎంఎంసి కార్యదర్శి చౌదారెడ్డి మృతి

*మధిర,ఏప్రిల్11ప్రభాతవార్త*

మధిర వ్యవసాయమార్కెట్ కమిటి ప్రత్యేకశ్రేణి కార్యదర్శి కె.చౌదరెడ్డి(58) గుండెపోటుకు గురై మంగళవారం మృతిచెందారు. మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుకు గురికావడంతో ఆయనను హుటాహుటీన ఖమ్మంలోని ఓప్రయి వేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ తుదిశ్వాసవిడిచినట్లు తెలిసింది. ఈయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు ఇటీవలి యుఎస్‌కు ఉద్యోగార్ధం వెళ్ళడం జరిగిందని సమాచారం. ఈయన స్వగ్రామం తిరుమలాయపాలెంకు ఆయన పార్ధీవదేహాన్ని తరలించారు. గురువారం ఈయన అంత్యక్రియలు నిర్వహించే అవకాశం ఉంది. ఈయన మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న మాజీ మార్కెట్‌కమిటి ఛైర్మన్ చిత్తారు



నాగేశ్వరరావు, మధిర ఎంఎంసి సిబ్బంది ఆయన పార్ధీవదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబానికి ప్రఘాడ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తంచేసారు.

## గోదావరిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని గోదావరిలోని మూడవ పిల్లర్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం మంగళవారం లభ్యమైంది. దీంతో మృతదేహాన్ని చూసిన వారు వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందిచగా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి భద్రాచలంకు తరలించారు. ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా మృతుడు యొక్క వివరాలు తెలిసిన వారు ఎవరైనా ఉంటే భద్రాచలం పట్టణ పోలీసులను సంప్రదించాలని తెలిపారు.

## సిపిఐ(ఎం) సానుభూతిపరులు శ్రీను మృతి

*వైరా, ఏప్రిల్11,ప్రభాతవార్త:*



వైరా హనుమాన్ బజార్ నందు సిపిఐ(ఎం) పార్టీ సానుభూతిపరులు ఈర్ల శ్రీను(48) మంగళవారం మరణించారు. మృతుడికి భార్య, ఒక కుమారుడు ఉన్నారు. సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, రూరల్ మండలల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, అమరజీవి ఈర్ల శ్రీను భౌతికఖాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారితో పాటు సిపిఐ(ఎం) వైరా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు చింతనిప్పు చలపతిరావు, పట్టణ కమిటీ సభ్యులు గుడిమెట్ల మోహన్‌రావు, శాఖా కార్యదర్శి ఓర్సు సీతారాములు తదితరులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దేవుళ్ళ కృష్ణ,దేవుళ్ళ మంగా, బత్తుల ప్రమీల, గోపి, రామకృష్ణ, బంధువులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వాణిజ్య విభాగం నియోజకవర్గ అధ్యక్షులుగా డాక్టర్ పెరుమాళ్ళ



*వైరా, ఏప్రిల్11,ప్రభాతవార్త:*

వైరా నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులుగా సాకేత్ కృష్ణ హాస్పిటల్ ఛైర్మన్ లయన్ డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తిని వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ నియమించారు. నియామక పత్రాన్ని తమ క్యాంపు కార్యాలయంలో కృష్ణమూర్తికి అందించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించి అభినందన తెలియజేశారు.

అభినందనలు తెలియజేసిన వారిలో పట్టణ పార్టీ అధ్యక్షులు మద్దెల రవి, మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, వైరా వర్తక సంఘం అద్యక్షులు, కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, జిల్లా పార్టీ నాయకులు చింతనిప్పు మురళీధర్‌రావు, పసుపులేటి మోహన్‌రావు, కర్నాటి హనుమంతరావు, ఏదునూరి శ్రీనివాసరావు, మరికంటి శివ, సక్కుబాయి తదితరులు ఉన్నారు.

## నేరాలు-దారుణాలు

### అక్రమంగా అటవీ ఉత్పత్తులు తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

*గుండాల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :*

గత కొంత కాలంగా అటవీ ఉత్పత్తులు కొందరు వ్యక్తులు రాత్రి వేలల్లో అక్రమంగా తరలిస్లున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్టేషన్, అటవీశాఖ అధికార్లకు సేల్స్‌మెన్ అంబటి శ్రీనివాస్ మంగళవారం ఫిర్యాదు చేసారు. జనవరి మాసం నుండి డిఆర్ డిపోల ద్వారా అటవీ ఉత్పత్తులు సేకరిస్తున్నప్పటికీ కొంత మంది దళారులు గ్రామాల్లో సంచరిస్తూ రాత్రి వేలల్లో సేకరిస్తూ నిబంధనలకు విరుద్ధంగా పనులు చేస్తున్నారని అలాంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు ప్రకటన విడుదల చేసారు.

### మహిళా ఉద్దరణే ధ్యేయంగా బతికిన పూలే



*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :*

మహిళల చదువులకు కంకణం కట్టుకొని తానే స్వయంగా తన జీవిత భాగస్వామిని చదువులకు ప్రోత్సహించిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని సీఐటీయూ జిల్లా నాయకుడు అబ్బుల్ నబి అన్నారు. ఇల్లెందులో మంగళవారం తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నిమ్న జాతుల అభివృద్ధికి, అణిచివేతకు వ్యతిరేకంగా బలహీన వర్గాల సంక్షేమం కోసం అహర్నిషలు కృషి చేసిన మహనీయుడు జోతీరావు పూలే అని అన్నారు. పూలే జయంతి సందర్భంగా సీఐటీయూ కార్యాలయం వద్ద పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కామ నాగరాజు, మహమూద్, లక్ష్మణ్‌పాసి, సామ్యా, యూసుఫ్, రమేష్, బిక్షం, రామ్మూర్తి, వై.శ్రీను, ఎల్కపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.


### అనుమానాస్పద రీతిలో వివాహిత మృతి

*దమ్మపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:*

అనుమానస్పద రీతిలో మండలంలో ఓ వివాహిత మంగళవారం మృతిచెందగా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాబడింది. పోలీస్‌ల కథనం మేరకు వడ్లగూడెం గ్రామానికి చెందిన చల్ల నాగేంద్రబాబు, మౌనికలకు 2011లో వివాహం జరిగింది. పెళ్ళయిన సంవత్సరం తరువాత నుండి అదనపు కట్నం కోసం మౌనికను నాగేంద్రబాబు వేధించే వాడని అంతేకాకుండా ఇతర మహిళలతో అక్రమ సంబంధాలు పెంచుకొని ఇబ్బందులకు గురిచేసేవాడని మృతురాలి తల్లిదండ్రులు చెబుతున్నారు. ఈ క్రమంలో సోమవారం రాత్రి మౌనిక(27) గుండుపోటుతో మృతిచెందిందని భర్త నాగేంద్రబాబు భార్య తరపున బంధువులకు సమాచారం ఇచ్చాడు. కాగా బంధువులు ఇంటికి చేరుకొని మృతురాలి ఒంటిపై గాయాలు ఉండటంతో ఆమె గుండెపోటుతో మరణించలేదని భర్త నాగేంద్రబాబే హత్య చేశాడని అనుమానం వ్యక్తం చేశారు. పోలీస్‌లు అనుమానస్పద కేసుగా నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

### ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

*తల్లాడ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*



ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, యాసంగి వరి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ఏన్కూరు, తల్లాడ మండలాల కమిటీల ఆధ్వర్యంలో తల్లాడ మండల డిప్యూటి తహశీల్దార్ ఏ. వనజకు వినతిపత్రం అందజేశారు. ప్రజాపంథం కల్లూరు డివిజన్ కార్యదర్శి ఏ. వెంకన్న మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వలన రైతులు తాము పండించిన యాసంగి వరి పంటలను ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకోవాల్సి వస్తుందన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తూ, కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్‌కె. లాల్‌మియా, కొండే వెంకటేశ్వరరావు, డి. శ్రీనివాసరావు, డి. రమణ, గడ్డం వెంకన్న, కుమారి, పుల్లమ్మ, సత్యం, నాగుల్‌మీరా, మర్రి తదితరులు పాల్గొన్నారు.




# బండారుగూడెం పాఠశాలకు అంతర్జాతీయ గుర్తింపు

**-యూనిసెఫ్ పుస్తకంలో పాఠశాలకు చోటు**

**-ఆనందం వ్యక్తం చేస్తున్న గ్రామపంచాయతీ సర్పంచ్, హెచ్ఎం బెక్కంటి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలోని దుమ్ముగూడెం మండలంలో మారుమూల ప్రాంతంలో ఉన్న బండారిగూడెం ప్రాథమికోన్నత పాఠశాలకు క్లీన్ అండ్ గ్రీన్ ఈ కో ఫ్రెండ్లీ మరియు క్లైమెట్ రెసిడెంట్పై అంతర్జాతీయ స్థాయిలో ఉన్న యూనిసెఫ్ సంస్థ గుర్తింపునిచ్చింది. యూనిసెఫ్ సంస్థ ముద్రించే పుస్తకంలో బండారుగూడెం ప్రాథమికోన్నత పాఠశాలకు చోటు కల్పించనుంది. ఈ మేరకు



కేంద్ర ప్రభుత్వ అధికారులు, యూనిసెఫ్ సభ్యులు ఈ నెల 17 నుండి 20వ తేదీ లోపు బండారుగూడెం పాఠశాలను సందర్శించి ఒక నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపనుంది. గుర్తింపు పొందిన విషయమై యూనిసెఫ్ ప్రతినిధులు పాఠశాల హెచ్ఎం. బెక్కంటి శ్రీనివాసరావుకు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్రంలో మారుమూల ఏజెన్సీ ప్రాంతానికి చెందిన బండారుగూడెం ప్రాథమికోన్నత పాఠశాల గుర్తింపు పొందడం పట్ల ఆ గ్రామపంచాయతీ సర్పంచ్ కాటిబోయిన వెంకటేశ్వర్లు, హెచ్ఎం బెక్కంటి శ్రీనివాసరావు, విద్యకమిటీ చైర్మన్ కుంజా నాగేశ్వరరావులు హర్షం వ్యక్తం చేశారు. 2018వ సంవత్సరం వరకు సాధారణ పాఠశాలగా తమ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను పాఠశాల హెచ్ఎం బెక్కంటి శ్రీనివాసరావు కృషితో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు పొందడం ఎంతో ఆనందంగా ఉందని గ్రామసర్పంచ్ వెంకటేశ్వర్లు తెలిపారు. గత రెండు, మూడు సంవత్సరాలుగా పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం అన్ని సదుపాయాలు సమకూర్చి పలు స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ సహకారాలతో పాఠశాలను అభివృద్ధి చేసి పాఠశాల పేరును, గ్రామం పేరును పతాక స్థాయికి తీసుకువెళ్ళిన హెచ్.ఎం బెక్కంటి శ్రీనివాసరావును గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట

**- అక్రమంగా వేసిన ఇసుక ర్యాంపును తొలగించిన అధికారులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఇసుకాసురుల దోపిడికి మండల రెవెన్యూ అదికారులు అడ్డుకట్ట వేశారు. దుమ్ముగూడెం మండలం ఇంచార్జ్ తహసిల్దార్ ప్రతాప్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది ఇటీవల గోదావరి నది నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న గంగోలు, వెంకటరాంపురం, సీతారాంపురం, తదితర గ్రామాల వద్ద గోదావరి నదికి వేసిన ఇసుక ర్యాంపులను తొలగించారు. తాజాగా దుమ్ముగూడెం గ్రామం వద్ద గోదావరి నదికి వేసిన ఇసుక ర్యాంపును జేసీబీ సహాయంతో తొలగించారు. అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు చేపడుతామని ఇంచార్జ్ తహసిల్దార్ ప్రతాప్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఆదినారాయణ, లక్ష్మయ్య, వీఆర్ఏలు గణేష్, రాజేష్, పలువురు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మదర్‌థెరిస్సా డిగ్రీ కళాశాలలో సొట్టర్ స్టడీ సర్వే

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



జాతీయ విద్యాప్రణాళిక చట్టం -2019 -20కు సంబంధించిన సొట్టెర్ స్టడీ సర్వే చేయుటకు స్థానిక మదర్‌థెరిస్సా డిగ్రీ కళాశాలను టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ అండ్ సైన్స్ మహారాష్ట్ర బృందం మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలను సందర్శించి పరిపాలన విధానం, బోధన అంశాలు, బోధన సామాగ్రి, తరగతి గదులు, అధ్యాపకులు, చాత్రోపాధ్యాయులతో సమావేశం నిర్వహించి చర్చించారు. ఈ సమావేశానికి నాగుల రమేష్ అధ్యక్షతన వహించారు. రమేష్ కళాశాల పురోగతిని కళాశాల యాజమాన్యాన్ని గూర్చి అభినందలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ తోటమళ్ల వెంకటరమణ, కళాశాల ప్రిన్సిపల్ విజయమోహన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీఎన్‌జీవోఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :

టీఎన్‌జీవోస్, నీటిపారుదల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శాఖ నందు జ్యోతిరావుఫూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సెక్రటరి గగ్గూరి బాలకృష్ణ మాట్లాడుతూ .. అంటరానితరం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్దరణకు కృషి చేశాడని, ప్రజలకు సమాన అణగారిన వర్గాల అభ్యున్నతి ఓసం పనిచేసి, అన్ని మత సామాజిక సంస్కరణ ఉద్యమంలో ఫూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణింపబడ్డారని అన్నారు. ట్రెజరీ పడిగ నర్సింహారావు, జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సాధిక్‌పాషా మాట్లాడుతూ .. జ్యోతిరావుఫూలే అగ్రగన్యుడని కొనియాడారు. కార్యవర్గ సభ్యులు లింగమూర్తి, బెంజిమెన్ వెంకటనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావుపూలే స్పూర్తితో మనువాదులను ఎదుర్కోవాలి -సీపీయం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



జ్యోతిరావుఫూలే స్పూర్తితో దేశాన్ని పాలిస్తున్న మనువాదులను ఎదుర్కోవాలని సీపీయం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి పిలుపునిచ్చారు. మంగళవారం జ్యోతిరావుఫూలే జయంతి సందర్భంగా ఫూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. మహిళలు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాలు సామాజికంగా, ఆర్దికంగా, రాజకీయంగా, సాంస్కృతికంగా అభివృద్ధి చెందినప్పుడే దేశం పురోగమిస్తుందని అందుకు ఫూలే చూపిన మార్గంలో ప్రజా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు ఎం.రేణుక, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్‌బాబు, వై.వెంకటరామారావు, పీ.సంతోష్‌కుమార్, పట్టణ కమిటీ సభ్యులు జీ.లక్ష్మీకాంత్, కుంజా శ్రీనివాస్, డివైఎఫ్ఐ నాయకులు ప్రేమ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మహత్మ జ్యోతిరావుఫూలే 196వ జయంతి వేడుకలను స్థానిక మాజీ ఎమ్మెల్యే, బిజేపీ రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి నివాసం నందు ఘనంగా నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా బిజేపీ మండల అద్యక్షులు ములిశెట్టి రామ్మోహన్‌రావు మాట్లాడుతూ .. గిరిజన, దళిత, బలహీన వర్గాల ఆశాజ్యోతి వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన మహావ్యక్తి, వారి సతీమణి సావిత్రిఫూలే మొట్టమొదటి ఉపాధ్యాయురాలు అని, ఆమె బలహీన వర్గాల వారికి విద్య నేర్పాలనే ఉద్ధేశ్యంతో పాఠశాలలను స్థాపించి విద్యను అందించారని కొనియాడారు. ప్రధాన కార్యదర్శులు చెల్లుబోయిన వెంకన్న, త్రిబులెక్స్ చక్రవర్తి, మాజీ జడ్పీటీసీ కుంజా ధర్మ, మండల ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షులు గొర్రెముచ్చు జయరాజు, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు పేరం ఉపేందర్, పాండురంగాచారి, శ్రీను, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.




## అర్హులైన వారందరికి రేషన్‌కార్డులు ఇవ్వాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :




భద్రాచలం పట్టణ కేంద్రంలోని సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద పార్టీ కార్యాలయంలో పీవోడబ్ల్యూ, పీవైఎల్ సంఘాల ఆధ్వర్యంలో ప్రజలకు ఆహార భద్రత కల్పించే ప్రణాళికలు కల్పించాలనే డిమాండ్‌లతో పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీవోడబ్ల్యూ మహిళా సంఘం కార్యదర్శి కెచ్చెల కల్పన మాట్లాడుతూ .. పాలకులు ప్రతి 15 రోజులకు ఒకసారి పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతున్నందున రవాణా ఖర్చులు పెరిగి సామాన్యుడు ఉప్పు, పప్పు, నూనె ఇలా ప్రతి వస్తువు ధరలు కూడా పెరిగిపోయాయని, దీనితో మూలిగే నక్కపై తాటి పండు పడిన చందంగా ప్రజలు పరిస్థితి తయారైందని అన్నారు. అదేవిధంగా గ్యాస్ బండ ధర కూడా పెంచడంతో ప్రజలు ఏమి తినాలో ఏమి వండాలో తెలియని పరిస్థితి నెలకొందని, కాబట్టి ఒక్కొక్కరికి 5 కేజీల చొప్పున రాష్ట్రం, కేంద్రం నుండి 10 కేజీల సన్న బియ్యం, కందిపప్పు, ఉప్పు, పసుపు, కారం, చింతపండు, గోధుమలు, పల్లీలు, పంచదార, టీ పొడి ఉచితంగా అందించాలని అర్హులందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఎల్‌వై డివిజన్ నాయకులు కొండా చరణ్, మునిగల శివ, కొక్కెరపాటి రవి, పీవోడబ్ల్యూ టౌన్ కార్యదర్శి కుమారి, జీ.రమణ, సుహాసిని, నాగరత్నం, జయ తదితరులు పాల్గొన్నారు.

## పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



మండల పరిధిలోని అంజనాపురం గ్రామ శివారు దర్గా ప్రాంతంలో విశ్వసనీయ సమాచారం మేరకు గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు పేలుడు పదార్థాలు కలిగి ఉన్నారని గుర్తించి ఎస్ఐ సంతోష్ తన సిబ్బందితో వెళ్లడంతో ఎస్ఐ రాకను గమనించిన దుండగులు పేలుడు సామాగ్రిని వదిలి పారిపోయినట్లు సమాచారం. ఒక రేడియో, ఒక వీడియో కెమెరా, ఒక హెచ్ఎస్ఎఫ్ సెట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయంపై పాల్వంచ సిఐ నాగరాజుకు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరకుని పేలుడు సామాగ్రిని పోలీస్ స్టేషన్‌కు తరలించి దుండగుల కోసం గాలిస్తున్నారు.

# జై భారత్ సత్యాగ్రహ సభను విజయవంతం చేయండి



**ఎర్రుపాలెం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :**
మండలం నుంచి అత్యధిక సంఖ్యలో కాంగ్రెష్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జై భారత్ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి మంగళవారం ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రాజులదేవరపాడు గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల పట్ల వ్యవహరిస్తున్న నిరంకుశ ధోరణికి నిరసనగా మధిర నియోజకవర్గ శాసన సభ్యులు, శాసన సభాపక్ష నేత మల్లు భట్టి విక్రమార్క చేపడుతున్న హాథ్ సే హాథ్ జోడో పాదయాత్రలో భాగంగా ఈ నెల 14న రాహుల్‌గాంధీ పై అనర్హత వేలుపై నిరసనగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో హాథ్ సే హాథ్ జోడో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేస్తున్న తెలంగాణ రాష్ట్ర శాసన సభ పక్షనేత మధిర శాసన సభ్యులు భట్టి విక్రమార్క మల్లు ఆధ్వర్యంలో జై భారత్ సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. అనంతరం మంగళవారం సాయంత్రం భారీ బహిరంగ సభ నిర్వహిస్తారు. ఈ సత్యాగ్రహ దీక్షకు ముక్య అతిథులుగా ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున్‌రెడ్డి, రాజస్దాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్, కేసీ వేణుగోపాల్, ముకుల్ వాస్నిక్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంపి రేవంత్‌రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ మాణిక్‌రావు ఠాక్రే, రోహిత్ చౌదరి, నదీమ్ జావేద్, తెలంగాణ రాష్ట్రకాంగ్రెష్ పార్టీ ముఖ్య నాయకలు పాల్గొననున్నారని తెలిపారు. ఎర్రుపాలెం మండలం నుంచి కాంగ్రెష్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యక్షులు బండారు నర్సింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు కోటపాటి పాండురంగారావు, కిసాన్ సెల్ తల్లపురెడ్డి నాగిరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు మల్లెల లక్ష్మణ్‌రావు, యన్నం పిచ్చిరెడ్డి, గూడేటి బాబురావు, నంద్రు జనార్ధన్, కంచర్ల వెంకటనర్సయ్య, కోటపాటి రామకృష్ణ, వేమిరెడ్డి వెంకటరెడ్డి, దేవరకొండ ఏడుకొండలు, వరికుటి శాంతయ్య, దొమందల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

### పొంగులేటి బాటలోనే పయనం



**కామేపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:**
మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెన్షన్ చేసిన మరునాడే ఖమ్మం జిల్లాలో రాజీనామాల పర్వం మొదలైంది. దానిలో భాగంగా పొంగులేటి వర్గం నాయకులు, మాజీ జడ్పీటీసీ, ప్రస్తుత డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీ పొంగులేటి శ్రీనన్నను తడిగుడ్డతో గొంతు కోసినట్లుగా, నమ్మకద్రోహం చేసిందని ఆరోపించారు. ఇన్ని రోజులు ఉపయోగించుకుని ఆయన ద్వారా రాజకీయ లబ్దిపొంది సస్పెండ్ చేసిందన్నారు. అలాంటి వ్యక్తిని అవమానించినందుకుగాను బాధాకరంగా ఉన్నదని, ఆయన వెంట నడవడానికి మేమంతా సిద్దంగా ఉన్నామని తెలిపారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయనందున ప్రజల ముందు దోషిగా నిలబెట్టి రోజులు దగ్గరలో ఉన్నాయని హెచ్చరించారు. రాష్ట్రంలో కేసీఆర్ పెట్టిన దళిత బంధు, నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్ రూమ్ ఎక్కడ అమలు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. అదే విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు చెత్తబుట్టలో చేరాయని విమర్శించారు. ఆయనతో పాటు మత్స్యశాఖ సంఘం అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, మాజీ ఉపసర్పంచ్ దరావత్ లాలు, మాజీ వార్డు మెంబర్లు బండి ఉపేందర్, ప్రస్తుత వార్డు మెంబర్ బానోతు లక్ష్మనాయక్, చల్ల మల్లయ్య, చింతల పెద్ద వెంకయ్య, బాదావత్ నాగరాజు, రాయల నాగశంకర్, పగిడిపల్లి రాములు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు ప్రకటించారు.

## కులవ్యతిరేక ఉద్యమానికి మార్గదర్శి పూలే



**కామేపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:**
దేశంలో మొదటిసారిగా కుల వివక్షతను వ్యతిరేకించి, అట్టడుగు వర్గాల అభివృద్ధి కొరకు పాటుపడిన సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావుపూలే అని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కొనియాడారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ 19వ శతాబ్దంలోనే బడుగు బలహీన వర్గాల వారు అభివృద్ధి కాకపోవడానికి ప్రధాన కారణం విద్య లేకపోవడం అని గ్రహించి ముఖ్యంగా మహిళలకు విద్య లేకపోవడం వలన అభివృద్ధి కాలేకపోతున్నారని భావించి తన భార్య అయిన సావిత్రిబాయి పూలేకు చదువు నేర్పించి నతర్వాత బాలికల కొరకు ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేసి సమాజ ఉద్ధరణ కోసం పాటుపడి కృషి చేసిన మహానుభావుడని, కుల వివక్ష ఎక్కువగా ఉన్న ఆ రోజులలో అంటరానివాడిగా పరిగణించి కనీసం వారి బ్రాహ్మణ స్నేహితుడి వివాహ ఊరేగింపులో సైతం అవమానించారని, అప్పుడే కుల వ్యవక్షకు గురైన ఎంతో మందిని కూడగట్టుకుని కుల వ్యతిరేక ఉద్యమానికి నాంది పలికాడు. దాదాపు 200 సంవత్సరాలు అయినప్పటికి ఈనాటికి అక్కడకక్కడ కుల వివక్ష ఉండటం దురదృష్టకరమని, మనమంతా జ్యోతిరావుపూలే ఆశయ సాధనకు పాటుపడాల్సిన అవసరం ఉందని మల్లిబాబు యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సంఘం అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, గొర్రెలు సంఘం అధ్యక్షులు ముత్తబోయిన రామ్మూర్తి, మాజీ ఎంపీపీ దొడ్డిగర్ల సుందరం, మాజీ సర్పంచ్ దరావత్ లాలు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, ఎల్‌హెచ్‌పిఎస్ మండల భూక్యా నాగేందర్‌బాబునాయక్, వెంకయ్య, బాదావత్ నాగరాజు, రాయల నాగశంకర్, చల్ల మల్లయ్య, రాములు, బిక్కు వీరనాగులు, తదితరులు పాల్గొన్నారు

### ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలి

**కామేపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :**
సంపూర్ణ అంధత్వ నిర్మూలనే లక్ష్యంగా కంటి వెలుగు కార్యక్రమంను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కామేపల్లి మండలం ఊట్కూరు సర్పంచ్ కోడెం సులోచన, ఉప సర్పంచ్ ఏపూరి లతాదేవి, డాక్టర్ ఎస్‌కె ఉస్మాన్‌లు కోరారు. ఊట్కూరులో మంగళవారం కంటి వెలుగు శిబిరంను ప్రారంభించారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కండ్ల అద్దాలు, మందులను సైతం అందిస్తున్నట్లు వెల్లడించారు. 18ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది హెచ్‌ఈవో బానోత్ దూప్‌సింగ్, హెల్త్ సూపర్‌వైజర్ ఎం.రాజు, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ సంపూర్ణ, ఏఎన్ఎం ఎస్.రమాదేవి, కార్యదర్శి బి.రవికుమార్ పాల్గొన్నారు.

### మిషన్ వాత్సల్య పథకానికి ధరఖాస్తు చేసుకోండి

**కామేపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:**
అనాధ బాలలకు నిస్సహాయ స్దితిలో ఉన్న చిన్నారుల్ని ఆర్ధికంగా ఆదుకోవడానికి అనాధ బాలలకు కేంద్ర ప్రభుత్వ మిషన్ వాత్సల్య పథకం ద్వారా ఆర్ధిక చేయూత బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ప్రకటించారు. ఈ పథకం కింద అర్హులైన వారికి ప్రతినెలా రూ.4వేలు అందజేస్తారు. ఈ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలె శ్రీనుయాదవ్ మంగళవారం కోరారు.

### మద్దులపల్లిలో పూలే జయంతి

మద్దులపల్లి గ్రామంలో జ్యోతిరావుపూలే 193వ, జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మందుల ప్రభాకర్ మాదిగ పూలమాలలు వేసి నివాళులర్పించి పూలే సేవలను కొనియాడారు.




## సదరన్ క్యాంపునకు విశేషస్పందన



**మధిర, ఏప్రిల్11ప్రభాతవార్త**
మధిర ఎర్రుపాలెం, బోనకల్, చింతకాని మండలాలకు చెందిన అర్హులైన దివ్యాంగులను గుర్తించేందుకు గాను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సదరన్ క్యాంపును మంగళవారం మధిర మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. ఈక్యాంపును మధిర మున్సిపల్ ఛైర్‌పర్సన్ మొండితోకలత, కమీషనర్ అంబటిరమాదేవిలు ప్రారంభించారు. ముందుగా ఆన్‌లైన్‌లో స్లాట్‌నమోదు చేసుకున్న వారికి వైద్యులు వైకల్య పరిక్షలు నిర్వహించి నివేదికలు తయారు చేసారు. పూర్తిస్థాయిలో వాటిని ధృవీకరించిన తరువాత అర్హులైన వారికి పత్రాలను అందచేయడం జరుగుతుందని వైద్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆసుపత్రికి చెందిన వైద్యులు పాల్గొన్నారు.

## 22నుండి శతచండీ సహిత రాజ శ్యామల మహాయాగం



**మధిర, ఏప్రిల్11ప్రభాతవార్త**
మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీరాజరాజనరేంద్ర స్వామి వారి ఆలయంలో ఈనెల 22నుండి ఐదు రోజుల పాటు రుద్రసహిత శతచండీపూర్వక రాజశ్యామల మహాయాగాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి తెలిపింది. ఈమేరకు మంగళవారం గోడప్రతులను మున్సిపల్ వైస్‌ఛైర్‌పర్సన్ శీలంవిద్యాలత వెంకటరెడ్డి, కౌన్సిలర్ తొగరువరలక్ష్మి, అర్చకుడు దాములూరిసతీష్‌శర్మ, ఛైర్మన్ వేల్పులశ్రీనివాసరావు, కమిటిసభ్యులు గ్రామానికి చెందిన ముఖ్యులు ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి పెద్దఎత్తున్న భక్తులు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈమహాయాగానికి సరస్వతిపుత్రులు, ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావును ఆయన స్వగ్రామం కాకినాడకు వెళ్ళి ఆహ్వానపత్రికను అందచేసి ఆహ్వానించినట్లు భరత్‌విద్యాసంస్థల ఛైర్మన్ శీలంవెంకటరెడ్డి తెలిపారు.

### నేడు పుల్లారెడ్డిలో జాబ్‌మేళా

**మధిర, ఏప్రిల్11ప్రభాతవార్త**
హైదరాబాద్‌కు చెందిన హెటిరోల్యాబ్స్ కంపెనీ ఆధ్వర్యంలో బుధవారం మధిర పట్టణంలోని శీలంపుల్లారెడ్డి డిగ్రి, పిజి కళాశాలలో వాక్‌ఇన్ ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ శీలంవెంకటరెడ్డి తెలిపారు. ఈఇంటర్వ్యూకు గత ఏడాది డిగ్రీ పూర్తిచేసిన విద్యార్థులు, ఈఏడాది డిగ్రి పరిక్షలు రాస్తున్న విద్యార్ధులు కూడా హాజరుకావచ్చునని ఆయన తెలిపారు. జూనియర్ ఆఫీసర్ పోస్టులకు గాను ఎంఎస్సీ(కెమిస్ట్రీ)విద్యార్ధులు, ప్రొడక్షన్–జూనియర్ కెమిస్ట్ పోస్టులకు గాను బిఎస్సీ, బికాం, బిఎ విద్యార్ధులు, మేయింటినెన్స్ జూనియర్ టెక్నీషియన్ పోస్టులకు గాను ఐటిఐ(ఫిట్టర్) డిప్లమో మెకానికల్ విద్యార్ధులు అర్హులుగా పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్ధులు తమ ఒరిజినల్ ధృవీకరణ పత్రాలను తీసుకుని ఈ ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు.




# జ్యోతిరావుపూలే జీవితం ఎందరికో ఆదర్శం

**- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

*లక్ష్మీదేవిల్లి, ఏప్రిల్ 11 - ప్రభాతవార్త:*

సమ సమాజ స్థాపన కోసం జోనయతిరావుపూలే చేసిన పోరాటాలు చూపిన కార్యదీక్షత ఎందరికో ఆదర్శనీయమని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. స్థానిక వివేకవర్ధని డిగ్రీ కాలేజీలో స్వేరోస్ ఆద్వర్యంలో జరుగుతున్న భీమ్ దీక్షలో భాగంగా మంగళవారం స్వేరోస్ సర్కిల్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షురాలు శివరంజని ఆధ్వర్యంలో జ్ఞాన ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ






సందర్భంగా ఆయన పాలొనగని పూలే సంఘ సంస్కరణలు తీసుకొచ్చే క్రమంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. జ్యోతిరావుపూలే సంవత్సరం వయసునసలో తన కన్నతల్లిని కోల్పోయారని గుర్తు చేశారు. ఆ సమయంలో ఒక పట్టుదల, కార్యదక్షతతో విద్యనభ్యసించి తిరిగి ఎందరికో విద్యాబోధనలు చేశారని అన్నారు. తనతో పాటు తన సహచరురాలు సావిత్రిబాయి పూలేతో సహ చదువు విలువను నేర్పి వారికి విద్యనందించంలో విశేష కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ పెద్దపల్లి సుదర్శన్, సత్యం, విద్యాసంస్థల ఛైర్మన్ ఎంవీ చౌదరి, స్వేరోజ్ జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి హరిబాబు, సృజన, కరుణాకర్‌లు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధులుగా అన్వర్, గిరిబాబు

*కొత్తగూడెం, ఏప్రిల్ 11 - ప్రభాతవార్త:*





బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధులుగా ఎస్‌కే అన్వర్, లకావత్ గిరిబాబులను పార్టీ జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ప్రకటించారు. సోషల్ మీడియా వేదికగా ఆయన ఈ మేరకు ప్రకటన జారీ చేశారు. ఎంతో నమ్మకంతో తమకు ఈ బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వ విప్ రేగా కాంతారావుకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికికృషి చేస్తామని, కార్యకర్తలందరికీ అనుక్షణం అండగా ఉంటామని అన్నారు. ఇంటింటికీ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి పూర్తిస్థాయిలో తీసుకెళ్లి అవగాహన కల్పిస్తామని, జిల్లా స్థాయిలో నాయకుల సహకారాలతో పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామన్నారు.

## అనుదీప్‌కు నివాళులర్పిస్తున్న ఎడవల్లి

*పాల్వంచ క్రైం, ఏప్రిల్ 11 - ప్రభాతవార్త:*



పాల్వంచ పట్టణం నెహ్రూబస్తీకి చెందిన కొత్తగూడెం నియోజకవర్గ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పూనెం అనుదీప్ మృతదేహాన్ని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ నివాళులర్పించారు. ఆయన మృతదేహంపై పార్టీ జెండాను కప్పి ఆయన ఆత్మశాంతి కోసం మౌనం పాటించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగానగ ఉండే వ్యక్తి ఆకస్మికంగా మృతి చెందడం చాలా బాధాకరమని అన్నారు. కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. నివాళులర్పించిన వారిలో నూకల రంగారావు, జలీల్, పైడిపల్లి మనోహర్‌రావు, చాంద్‌పాషా, వీరయ్య చౌదరి, లోగాని మురళి, కొండం వెంకన్నగౌడ్, చంద్రగిరి సత్యనారాయణ, రాము నాయక్, కాపా శ్రీనివాసరావు, షఫీ, ఇస్లావత్ రాజు, శెట్టిపల్లి వెంకట్, వేమారెడ్డి, భానుతేజ, వీరు నాయక్, సూర్యకిరణ్‌లు ఉన్నారు.

## పేదల ఆకలి గుర్తించేదే రంజాన్ పండుగ

*సుజాతనగర్, ఏప్రిల్ 11:*



పేదల ఆకలిని గుర్తించేదే రంజాన్ పండుగ అని, పేదలను పండుగలో భాగస్వామ్యం చేసేందుకు తోఫా పంపిణీ చేయడం అభినందనీయమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. మండల కేంద్రంలో టీఎన్ఆర్ ట్రస్టు ఛైర్మన్ తాండ్ర వెంకటేశ్వరరావు, మహ్మద్ ఖాజిమ్ ఆలీ ఆధ్వర్యంలో తోఫాలను అందించారు. సాబీర్‌పాషా, నయీంఖరేషి, డాక్టర్ ఫారూఖి, షేక్ భణిగిర, అల్లాభక్షి, భూక్యా దస్రు, హన్మంతరావులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

*ములకలపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :*



బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి, విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మంగళవారం ములకలపల్లిలో సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సీఐటీయూ కన్వీనర్ నిమ్మల మధు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో కులపరమైన వివక్షను అన్యాయాలను రూపు మాపడానికి తన జీవితాన్ని దారబోసిన మహాత్ముడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు, సీఐటీయూ మండల నాయకులు ఒరుగంటి శ్రీను, తేజావత్ లచ్చిరామ్, కీసరి గంగరాజు, మొర్రి బాబు, బుచ్చయ్య పాల్గొన్నారు.

## పార్టీ కార్యాలయంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. మహాత్మ జ్యోతిరావు పూటు గొప్ప సామాజిక వేత్తని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మహిళా విద్యను ప్రోత్సహించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జక్కం సుబ్రహ్మణ్యం, మాజీ జడ్పిటిసి భూపెల్లి నరసింహారావు, పార్టీ ఎస్సీ సెల్ మండల కన్వీనర్ వల్లదాసు సాలయ్య, గుంటుపల్లి ప్రసాద్, కేసుపాక శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం శ్రమించిన మహోన్నత వ్యక్తి పూలే

*కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 11 - ప్రభాతవార్త:*

పేద బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన మహోన్నతవ్యక్తి పూలే అని డీసీఎంఎస్‌వైస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సంఘసంస్కర్త, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని మంగళవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. మహిళల విద్యాభివృద్ధికి, నిరక్షరాస్యతను రూపుమాపేలా కృషి చేసిన వ్యకినత అన్నారు. సమాజంలో హెచ్చుమారిన అంటరానితనాన్ని, కులపరమైన వివక్షలను సమాజంలో జరుగుతున్న అన్యాయాలను రూపుమాపేలా కృషి చేసిన పూలే మనందరికీ ఆదర్శమని అన్నారు. బుడగం రాంమోహన్‌రావు, కనగాల నారాయణరావు, జరబన సీతారాంబాబు, చౌగానిపాపారావు, మైనేని వెంకటేశ్వర్లు, భూక్యా కిషన్‌లు పాల్గొన్నారు.

## సమాజానికి పూలే మార్గదర్శి

*కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 11 - ప్రభాతవార్త:*



మూఢత్వంతో జరిగిన భక్తిని కరాఖండిగా ఖండించి సమాజానికి వెలుగులు చాటిన పూలే నేటి సమాజానికి మార్గదర్శి అని పలువురు వక్తలు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం బస్టాండ్ సమీపంలోని ప్రకృతి ఆశ్రమంలో జరిగిన మహాత్మా జ్యోతిబాపూలేజయంతి సభలో పాల్గొని మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ సమాజానికి సహకరించే చదువులు చదవాలని కోరారు. కృష్ణయ్య, గోనె శ్రీకాంత్, మల్లెల రామనాథం, మారుపాక రమేష్, గుండపనేని సతీష్, సుగుణారావు, మొక్కల రాజశేఖర్, సింగర్ వెంకటముత్యం, కమలారాణిలు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యాలయంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సిరిపురం స్వప్న ఆధ్వర్యంలో మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహాత్మ జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడ్డారని ఆమె ఆన్నారు. స్త్రీ విద్యను ప్రోత్సహించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈవో కొమరం సమ్మయ్య, పంచాయతీ సిబ్బంది అనిల్ వెంకన్న, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కంచర్లను పరామర్శించిన ఎమ్మెల్యే వనమా



లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 11 - ప్రభాతవార్త: మండలంలోని శ్రీనగర్‌కాలనీలోని తన ఇంట్లో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు ప్రమాదశాత్తు జారిపడానదరు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు హుటాహుటిన ఆయన ఇంటికి వెళ్లి కంచర్లను పరామర్శించి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, ఎంపీపీలు శాంతి, సోనా, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, కౌన్సిలర్లు కోలాపురి ధర్మరాజు, పరమేష్ యాదవ్, ఎంపీటీసీ గోవిందు, టీఆర్ఎస్వీ జిల్లా అద్యక్షుడు అనుదీప్, టీబీజీకేఎస్ నాయకులు ఎండీ రజాక్, కూసన వీరభద్రం, బీఆర్ఎస్ నాయకులు అచ్చా నాగరాజు, మోరె భాస్కర్, బండి రాజుగౌడ్, తొగరు రాజశేఖర్, శ్రీనివాస్, పరమేశ్వరిలు పాల్గొన్నారు.




## ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 11 - ప్రభాతవార్త:



రామవరం మాలమహానాడు కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అద్యక్షుడు పూల రవీందర్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన చూపిన బాటలో అందరం నడవాలని, ప్రతీ ఒక్క మహిళ చదువుకోవాలని తద్వారా ఆర్థిక, రాజకీయ చైతన్యం పొందాలని, ఆ మహనీయుల ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంజీవరావు, గుడివాడ రాము, దాసరి అశోక్, రాజేందర్, హరినాథ్, జట్టి మోహన్, సురేష్, గునిగంటి కనకయ్య, మూర్తి, ఈశ్వరయ్యలు పాల్గొన్నారు.

## సామాజిక అణచివేతలపై పూలే పోరాటాలు ఆదర్శం



కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 11 - ప్రభాతవార్త: సమాజంలో కొనసాగుతున్న వివక్షతకు, అణిచివేతలకు గురవుతూ అంధకారంలో మగ్గుతున్న పీడిత కులాలకు, వమిళలకు వెలుగుదారి చూపిన మహోన్నత వ్యక్తి మ హాత్మా జ్యోతిరావుపూలే అనిసీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సాంఘిక విప్లవ కారుడు జ్యోతిరావుపూలే 196వ జయంతిని మంగళవారం నిర్వహించారు. దేశంలో అక్షరాస్యత కోసం ఎన్నో పోరాటాలు చేశారని, దళిత, బహుజన, మహిళలను చదువుకు దూరంగా పెట్టిన పరిస్థితుల్లో ఆయన చేసిన పోరాటం ఎంతో ఉందన్నారు. సావిత్రిబాయి పూలే, ఫాతిమా షేక్ సహకారంతో భారతదేశంలో తొలి పాఠశాలను స్థాపించారని, గ్రామాల్లో ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా పోరాడారని అన్నారు. బాల్యవివాహాల రద్దు, వితంతు స్త్రీల పునర్వివాహం కోసం కృషి చేశారన్నారు. ఎస్‌కే సాబీర్‌పాషా, వై.శ్రీనివాస్‌రెడ్డి, సలిగంటి శ్రీనివాస్, దమ్మాలపాటి శేషయ్య, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, రత్నకుమారి, భూక్యా శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## చుంచుపల్లిలో జ్యోతిరావుపూలే జయంతి

చుంచుపల్లి, ఏప్రిల్ 11 - ప్రభాతవార్త: మండల కేంద్రమైన చుంచుపల్లిలోని ఎంపీడీవో కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతిని నిర్వహిం చారు. ఎంపీపీ బదావత్ శాంతి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అట్టడుగు అణగారిన వర్గాల అణిచివేతకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడిన యోధుడు జ్యోతిబా గోవిందరావు పూలే అని, బుద్ధుడి బోధనలు, కబీర్ రచనలు, అబ్రహాం లింకన్ భావాజాలం పూలేని ప్రభావితం చేశాయని, అట్టడుగు వర్గాల్లో విద్యావ్యాపినత కోసం అనేక పాఠశాలలను పూలే దంపతులు ఏర్పాటు చేశారన్నారు. జూనియర్ సహాయకులు రఫీ, కృష్ణవేణి, పావని,జి.కృష్ణవేణి పాల్గొన్నారు.

## ఐఎన్‌టీయూసీ బాయి బాట

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 11 - ప్రభాతవార్త: ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం బాయి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏరియా వర్క్‌షాప్‌లో ఏరియా ఉపాధ్యక్షుడు ఆల్బర్ట్ ఆధ్వర్యంలో పిట్ మీటింగ్‌ను ఏర్పాటు చేశారు. ఈ మీటింగ్‌కు జనరల్ సెక్రటరీ శ్రీ త్యాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొని కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వివరించారు. జేబీసీసీఐ పర్మినెంట్ సభ్యులుగా నియమితులైన సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్‌ను, అందుకు సహకరించిన డాక్టర్ సంజీవరెడ్డిలను కార్మికుల తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాబోయే యూనియన్ ఎన్నికల్లో అత్యధిక సామర్థనయం పటిష్టమైన నాయకత్వం కలిగిన ఐఎన్‌టీయూసీని గెలిపించాలని కోరారు. నాగభూషనం, రమణయ్య, రాజేశ్వరరావు, సైమన్, అశోక్, వెంకటస్వామి, సూరిబాబు, కొమరయ్యలు పాల్గొన్నారు.

## జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 11 - ప్రభాతవార్త:



డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్టు చైర్మన్ గడల శ్రీనివాసరావు సహకారంతో తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్స్ యూనియన్ సారథ్యంలో పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లను మంగళవారం పంపిణీ చేశారు. చుంచుపల్లి హైస్కూల్, సింగరేణి హైస్కూల్, సెయింట్ మేరీస్ హైస్కూల్‌లో విద్యార్థులకు ఉచితంగా ఈ మజ్జిగ ప్యాకెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు మేనేజర్ చంద్రగిరి అంజి, పరమేష్, మర్రి కృష్ణ, మౌలాలి, బాబా, నరేష్, గిరి, వెంకట్, మాధవరావు, రాంబాబు, జానీ, జీవన్, స్వామిలు పాల్గొన్నారు.

# కేటీపీఎస్‌లో జ్యోతిరావుపూటే జయంతి



పాల్వంచ, ఏప్రిల్ 11 - ప్రభాతవార్త: పాల్వంచలోని కేటీపీఎస్ 5,6 దశల్లో మహాత్మా జ్యోతిరావుపూలే 196వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కేటీపీఎస్ 5వ దశ ఎంసీఆర్ హాల్‌లో చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పూలే స్ఫూర్తితో కారఇ్మకులు, ఇంజనీర్లు పనిచేయాలని, సంస్థకు, రాష్ట్రానికి మంచిపేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యర్రకమంలో సీఈతో పాటు ఎస్ఈలు వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, ధర్మారావు, కృష్ణ, మోక్షవీర్, రామారావు, చంద్రశేఖర్, ఏడీఈ భాగం రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి




కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 11 - ప్రభాతవార్త: బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్‌లో జ్యోతిరావుపూలే జయంతిని నిర్వహించారు. ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఆకుల నాగేశ్వరరావుగౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఉత్సవాల్లో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ, ఓబీసీ జాతీయ మీడియా సెల్ కో ఆర్డినేటర్ రంగాకిరణ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పూలే ఆశయాలు కార్యాచరణ నేటికీ స్ఫూర్తిదాయకమేనని అన్నారు. దేశంలో మనుషులంతా అన్ని రంగాల్లో సమానత్వంతో జీవించాలని, ఆదిపత్య విలువలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ తన జీవితాన్ని ధారపోసిన గొప్ప భారతీయ సామాజిక తత్వ వేత్త పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రవి గౌడ్, పొలిశెట్టి వెంకటేశ్వర్లు, టి.నరేంద్రబాబు, ఎడ్లపల్లి శ్రీనివాస్‌కుమార్, పిల్లి రాజేశ్వరరావు, జల్లారపు శ్రీనివాస్, చింతలచెరువు శ్రీనివాస్, రాయుడు నాగేశ్వరరావు, పైడిపాటి రవీందర్, రాజేష్ నాయక్, గుమలాపురం సత్యనారాయణ, ఆముదాల వెంకటనర్సయ్య, మాడిశెట్టి శ్రీనివాస్, గుండ్ల నర్సయ్య గౌడ్, జయమ్మ, రాజయ్యగౌడ్, బిర్ర నరసింహారావులు పాల్గొన్నారు.

## బహుజనుల మార్గదర్శి పూలే

### - బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 11 - ప్రభాతవార్త:



భారత దేశంలో సాంఘి క సంస్కరణల కోసం మొట్టమొదటి పోరాటం మొదలు పెట్టిన సామాజిక విప్లవ కారుడు, బహుజనుల మార్గదర్శి మహాత్మా జ్యోతిరావుపూలే అని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. పూలే 196వ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్య మాత్రమే సరైన ఆయుధమని భవించిన మహోన్నత వ్యక్తి అని, పూలే దంపతులు 54 విద్యాలయాలు నిర్మించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోలా మల్లికా, కేతిని కుమారి, ఎర్రంశెట్టి రాజేశ్వరి, గందం శారద, నవ్య, సమీరా, మృదు సారిక పాల్గొన్నారు.

# ప్రజా ఆదరణ చూసి ఓర్వలేకనే..

**మాజీ ఎంపీ పొంగులేటిని సస్పెండ్ చేయడం దుర్మార్గమైన చర్య**

**- ఒక్క సీటు కూడా ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ గెలవదు**

**-మా వెంటే మెజార్టీ ప్రజా ప్రతినిధులు ఉన్నారు**

**-పొంగులేటికి మద్దతుగా రాజీనామాలు చేసేందుకు సిద్ధం**

**-పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య**



*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్11:*

ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిర్వహించే ఆత్మీయ సమ్మేళనంకు ప్రజలు బ్రహ్మరథం పట్టి పెద్ద ఎత్తున పాల్గొనడం చూసి ప్రజా ఆదరణ, అభిమానాన్ని తట్టుకోలేక బీఆర్ఎస్ అధినాయకత్వం పార్టీ నుండి సస్పెండ్ చేయడం దుర్మార్గమైన చర్య అని పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు హనుమాన్ ఫంక్షన్ హాల్ నందు ఉమ్మడి ఖమ్మం జిల్లా జీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్యతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అన్ని రకాల ఎన్నికల్లో సీఎం కేసీఆర్, కేటీఆర్‌లు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని అనేక రకాలుగా వాడుకుని, ఇప్పుడు ఆయన ఎదుగుదలను చూసి ఓర్వలేకపోయారన్నారు. 2016లో స్వయాన సీఎం కేసీఆర్, కేటీఆర్‌లు బంగారు తెలంగాణ అభివృద్ధిలో భాస్వాములు కావాలని తమ పార్టీలోకి ఆహ్వానించి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని చెప్పి అనేక రకాలుగా ఉపయోగించుకుని అవమానపరిచారన్నారు. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు ఉప ఎన్నికలు మొదలు కార్పోరేషన్, సింగరేణి ఎన్నికల వరకు కీలక పాత్ర పోషించి ఎంతో కష్టపడి శ్రమించి పార్టీ అభ్యర్థులను గెలిపించారన్నారు. ప్రజలకు అన్ని రకాలుగా భరోసా కల్పిస్తూ ప్రతి గ్రామంలో శుభకార్యాలకు, ప్రైవేటు కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల పొంగులేటికి ప్రజల నుండి వస్తున్న ప్రజా అభిమానాన్ని చూసి ఎన్నో అడ్డంకులు, అనేక ఇబ్బందులు పెట్టారన్నారు. ఎన్నో అవమానాలు భరించి ఓపిక పట్టి పార్టీ కోసం పని చేశామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అడిగినందుకు సస్పెండ్ చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పుడు దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగిన చందంగా ఇప్పుడు పార్టీ నుండి సస్పెండ్ చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేశామంటే ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అంటే ఉమ్మడి రాష్ట్రంలోనే ఎంతో ప్రజా ఆదరణ, ప్రజా బలం ఉన్న నాయకుడిగా పేరు ఉందని అన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక్క సీటు కూడా రాదన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన ఏ ఒక్క హామీ సీఎం కేసీఆర్ అమలు చేయలేదన్నారు. పొంగులేటిని విమర్శించే స్థాయి, అర్హత ఏ ఒక్క ఎమ్మెల్యేకు లేదన్నారు. ఎమ్మెల్యే రేగా కాంతారావుకు పొంగులేటి పేరును ఉచ్చరించే అర్హత లేదన్నారు. ఇతర పార్టీల బీ పామ్‌పై గెలిచి బీఆర్ఎస్ పార్టీలో చేరినవాళ్లు పొంగులేటి గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. కేసీఆర్ కుటుంబం రాష్ట్ర బడ్జెట్‌ను బిర్యానీలా తిని ఎంగిలి చెయ్యిని దులుపుతుందన్నారు. మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన రాష్ట్రం ఇప్పుడు అప్పుల రాష్ట్రంగా మారిందన్నారు. ఇతర పార్టీల బీ పామ్‌పై 2014లో గెలిచి టీఆర్ఎస్‌లోకి వచ్చిన వారిని 2018లో ఓడించారని, 2018లో ఇతర పార్టీల బీ పామ్‌పై గెలచి బీఆర్ఎస్ పార్టీలోకి వచ్చిన వారిని 2023 ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రజలు మట్టి కలిపిస్తారని ఏ ఒక్కరు గెలవరన్నారు. పొంగులేటి జన బలాన్ని చూసి తట్టుకోలేక బీఆర్ఎస్ నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డితో ఉన్న ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి ఆయన సస్పెండ్‌కు మద్దతుగా రాజీనామాలు చేసేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. పినపాక నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో రెండు, మూడు రోజుల్లో వరసగా రాజీనామాల పర్వం ఉంటుందన్నారు. మెజార్టీ ప్రజాప్రతినిధులు మా వెంటే ఉన్నారని తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే పార్టీలో త్వరలో చేరనున్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మణుగూరు వైస్ ఎంపీపీ కేవీ రావు, ఉప సర్పంచులు పుచ్చకాయల శంకర్, బాజీ, తరుణ్‌రెడ్డి, కనకయ్య, సుబ్బారెడ్డి, మాదాడి రాజేష్, పాతూరి వెంకన్న, నాగేశ్వరరావు, మధు, కట్కూరి శ్రీను, పల్లపు తిరుమలేష్, చింతల కృష్ణ, మధుసూధన్‌రెడ్డి, వెంకట్రావ్‌లు పాల్గొన్నారు.

## గురుకుల డిగ్రీ కళాశాలను ఆకస్మికంగా తనిఖీచేసిన ఐటీడీఏ పీఓ

*అశ్వాపురం,ఏప్రిల్11,ప్రభాతవార్త.*

విద్యార్థుల యొక్క మేధాశక్తిని పెంపొందించడానికి వివిధ రకాల పుస్తకపఠనం చాలా ప్రాముఖ్యత కలిగినదని,ప్రతి విద్యార్థి వారికి ఇష్టమైన పుస్తకాలను చదివి దానికి సంబంధించిన సారాంశం సెమినార్ ద్వారా స్టేజీపై నిలబడి ఎలువంటి భయాందోళనలకు గురికాకుండా తోటివిద్యార్థులకు తెలియజేసే విధంగా సన్నద్ధం కావాలని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి గౌతమ్ పోట్రు అన్నారు.మంగళవారం ఆయన మిట్టగూడెంలోని గురుకుల బాలుర డిగ్రీ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన కళాశాలలోని తరగతిగదులు, డార్మెటరీ,వంటశాలలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల యొక్క సబ్జెక్టుకు సంబంధించిన పాఠాలతో పాటు లైబ్రరీలో వున్న మహనీయుల చరిత్రను చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, తనలోని ప్రతిభను చాటేవిధంగా ఎదగాలన్నారు. జెఈఈ, నీట్,టిసెట్,ఎంసెట్ పరీక్షలలో విద్యార్థులు మెరిట్ సాధించేలా తర్ఫీదు నివ్వాలని కళాశాల ప్రిన్సిపాల్ స్వప్నకుమారిని ఆదేశించారు.విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని,వాలీబాల్,కోకో,కబడ్డీ,పుట్‌బాల్ ఆటలలో ప్రావీణ్యత సాధించాలన్నారు.కళాశాలను భద్రాచలం నుండి ఇక్కడికి తరలించినందున విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తగినచర్యలు తీసుకోవాలని,కళాశాలకు కావాల్సిన డైనింగ్ టేబుల్స్, విద్యార్థుల ఉబస చేయడానికి మంచాలు,పరుపులు కొనుగోలుచేసి పంపిస్తామని తెలిపారు.విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, త్రాగునీరు,కరెంటు ఎల్లవేళలా వుండేలా,టాయ్‌లెట్స్ పరిశుభ్రంగా వుండేలా చర్యలు చేపట్టాలన్నారు. ఏపీఓ (జనరల్)ఇంచార్జి ఆర్సీఓ డేవిడ్‌రాజు,ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజి,ఆర్ఐ శ్రీనివాసరావు, సర్వేయర్ తిరుపతయ్య,కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



# ప్రగళ్ళపల్లి ప్రయత్నాలు ఫలించేనా ..?

**-చెంతనే గోదావరి ఉన్నా .. బీడుగా మారిన ఆదివాసీ భూములు**

**-ప్రగళ్ళపల్లి లిఫ్ట్ పునరుద్దరణ పనులకు రైతు శ్రీనివాసరాజు భగీరథ ప్రయత్నాలు**

**-ప్రగళ్లపల్లి పునఃరుద్ధరిస్తే 29వేల ఎకరాలకు సాగునీరు**

**-ప్రగళ్లపల్లి పునఃరుద్ధరణతో ఏజెన్సీ సస్యశ్యామలం**

**-గతంలో ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి తీసుకువెళ్లిన రైతు శ్రీనివాసరాజు**






*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

చెంతనే గోదావరి నది ఉన్నా భద్రాచలం డివిజన్‌లోని దుమ్ముగూడెం మండలంలోని ఏజెన్సీ గ్రామాలకు చెందిన భూములు సాగునీరు అందక బీడులుగానే ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద సీతారామప్రాజెక్టు నిర్మిస్తూ లిఫ్ట్ ద్వారా సుమారు 5 లక్షల ఎకరాల ఉమ్మడి ఖమ్మం జిల్లా భూములు సస్యశ్యామలం అయ్యేలా పనులు వేగవంతం చేసింది. కానీ గోదావరి ఎడమవైపు ఉన్న భద్రాచలం డివిజన్‌లోని దుమ్ముగూడెం మండలానికి సాగునీరు అందించేందుకు గత ప్రభుత్వాలు ఎటువంటి ప్రయత్నాలు చేయకపోవడం వల్ల బీడు భూములుగానే మిగిలిపోయాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత దుమ్ముగూడెం మండలంలోని గోదావరి నదిపై ప్రస్తుతం ఉన్న ప్రగళ్ళపల్లి లిఫ్ట్ పునఃరుద్దరించాలంటూ తద్వారా 29వేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చునని స్థానిక రైతు సాగి శ్రీనివాసరాజు ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి తద్వారా ముఖ్యమంత్రి కేసిఆర్‌ను కలిసి ప్రగళ్ళపల్లి లిఫ్ట్ గురించి వివరించారు. దీంతో 2021-2022 ఆర్థిక సంవత్సరంలో ఆనాడు ఆర్థిక మంత్రిగా ఉన్న హరీశ్‌రావు అసెంబ్లీ సాక్షిగా దుమ్ముగూడెం మండలంలో ఉన్న ప్రగళ్ళపల్లి లిఫ్ట్‌ను పున:రుద్దరించి గిరిజన గ్రామాలకు సాగునీరు అందిస్తామని ప్రకటించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం దుమ్ముగూడెం ఆనకట్టు సమీపంలో సీతమ్మసాగర్ ప్రాజెక్టును చేపట్టింది. ఈ ప్రాజెక్టు నిర్మాణం వల్ల గతంలో ఉన్న ప్రగళ్ళపల్లి లిఫ్ట్ పూర్తిగా మునిగిపోతుందని అదికారులు చెపుతున్నారు. దీంతో ప్రగళ్ళపల్లి లిఫ్ట్ అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. గోదావరి ఎడమవైపు దుమ్ముగూడెం ప్రాంతంలో ఉన్న ప్రగళ్ళపల్లి లిఫ్ట్ అభివృద్ధి చేసినట్లు అయితే దుమ్ముగూడెం మండలంలోని అనేక గిరిజన గ్రామాలకు చెందిన భూములు సస్యశ్యామలనం అవుతాయి. అలాగే తాలిపేరు స్త్రీకరణ ద్వారా ప్రగళ్ళపల్లి నీటిని తాలిపేరు కాలువలోనికి కలిపితే 12 వేల ఎకరాల ఆయకట్టుకు రెండు పంటలు పండేలా నీరు అందించవచ్చునని, ప్రగళ్ళపల్లి లిఫ్ట్ ద్వారా మండలంలో సుమారు 80 చెరువులు పూర్తిగా నింపి గిరిజన గ్రామాలలో ఉన్న భూముల్లో మూడు పంటలు కూడా పండించుకోవచ్చునని అదికారులు డీపీఆర్‌ను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించారు.

**-రైతు శ్రీనివాసరాజు భగీరథ ప్రయత్నం**

దుమ్ముగూడెం మండలంలోని గోదావరిపై ఉన్న పాత లిఫ్ట్ ఇరిగేషన్ అయిన ప్రగళ్ళపల్లి లిఫ్ట్‌ను పునఃరుద్దరించి లిఫ్ట్ కెపాసిటిని పెంచి ఎట్టి పరిస్థితులలోనైనా ఏజెన్సీలో ఉన్న గ్రామాలకు సాగు నీరు అందించాలనే సంకల్పంతో దుమ్ముగూడెం మండలానికి వివిధ కార్యక్రమాలకు వచ్చిన అధికారులకు, మంత్రులకు ప్రజాప్రతినిధులకు అనేక పర్యాయాలు లిఫ్ట్ గురించి వివరించి లిఫ్ట్ మంజూరయ్యేలా ప్రయత్నాలు కొనసాగించమని అనేక పర్యాయాలు వేడుకున్నాడు. సీతారామప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో లక్షల ఎకరాలకు సాగునీరు అందించే విధంగా తెలంగాణ ప్రభుత్వం పనులు చేపట్టిందని, అదే ప్రాజెక్టుకు గోదావరి ఎడమ వైపు ఉన్న దుమ్ముగూడెం మండలానికి ఎట్టి పరిస్థితులలోనైనా సాగునీరు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భగీరథ ప్రయత్నాలు చేస్తున్నారు.

**-త్రిఫేజ్ విద్యుత్ సమస్యను సీఎం దృష్టికి**

దుమ్ముగూడెం మండలంలో అనేక గిరిజన గ్రామాలలో త్రిఫేజ్ విద్యుత్ సరఫరా లేక రైతులు పంటలు పండించుకునేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నారని, మండలంలో ఉన్న త్రిఫేజ్ విద్యుత్ సమస్యను పరిష్కరించాలని రైతు సాగి శ్రీనివాసరాజు సీఎం దృష్టికి తీసుకువెళ్ళగా సీఎం ఆదేశాల మేరకు మండలంలోని 27 గిరిజన గ్రామాలలో అధికారులు త్రిఫేజ్ విద్యుత్‌ను పునఃరుద్ధరించారు. దీంతో ఆయా గ్రామాలకు చెందిన రైతులు పంటలు ఎండిపోకుండా రక్షించుకోగలుగుతున్నారు.

**-లిఫ్ట్‌ను పునఃరుద్దరిస్తే ఏజెన్సీ సస్యశ్యామలం**

ప్రస్తుతం గోదావరి నదిపై దుమ్ముగూడెం మండలంలో ఉన్న ప్రగళ్ళపల్లి లిఫ్ట్‌ను ఆధునీకరించేందుకు ప్రభుత్వం నిధులు కేటాయిస్తే ఏజెన్సీ ప్రాంతం సస్యశ్యామలం అవుతుంది. సుమారు రూ.645 కోట్ల వ్యయంతో ప్రగళ్ళపల్లిని పునఃరుద్దరిస్తే 27వేల ఎకరాలు ఆయకట్టుకు నీరు అందించవచ్చునని అదికారులు డీపీఆర్‌ను సిద్ధం చేసి ప్రభుత్వానికి అందించారు. ప్రభుత్వం ప్రగళ్ళపల్లి లిఫ్ట్‌పై దృష్టి సారించి దుమ్ముగూడెం మండలంలోని ఆదివాసీ గ్రామాలకు సాగు నీరు అందించాలని ఈ ప్రాంత రైతులు ముక్తకంఠంతో కోరుకుంటున్నారు.

# ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు

ఖమ్మం, ఏప్రిల్ 11 (ప్రభాతవార్త):

మహాత్మా జ్యోతిరావుపూలే 197వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. నగరంలోని శ్రీ శ్రీ సర్కిల్ వద్ద గత మహాత్మా పూలే విగ్రహానికి ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథి, నామ నాగేశ్వరరావు, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, డీసీఎంఎస్ చైర్మన్





కూరాకుల నాగభూషణం, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, జిల్లా రైతుబంధు సమితి చైర్మన్ నల్లమల్ల వెంకటేశ్వరరావు, అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి జ్యోతి, అధికారులు, ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల పెద్దలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ మాట్లాడుతూ.. పూలే సామాజిక విప్లవ కారుడని, ఆయన దేనికోసం కృషిచేశారో, ఆ కృషిని ముందుకు తీసుకెళ్లడానికి కార్యోన్ముఖులు కావాలన్నారు. ప్రభుత్వం అధికారికంగా జయంతి ఉత్సవాలను జరుపుతుందని, వారు ఇచ్చిన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతి బాపూలే వెనుకబడిన వర్గాల కోసం చేసిన కృషి మరువలేనిదని అన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చదువుతోనే గొప్ప వ్యక్తి అయ్యారని, కులం శాపం కావద్దని, అణచివేతకు, సామాజిక వెనుకబాటుకు వ్యతిరేకంగా, సామాజిక న్యాయం కోసం అనేక మంది పోరాటాలు చేశారన్నారు. మేయర్ నీరజ మాట్లాడుతూ.. కులాలను తక్కువ చేయవద్దని, గొప్పగా మాట్లాడుకోవాలని అన్నారు. మహిళలు విద్యావంతులైతే కుటుంబం, సమాజం బాగు పడుతుందన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ.. అనేక ఆంక్షలతో కూడి నాటి సమాజంలో నెలకొని ఉన్న రుగ్మతలను పారద్రోలేందుకు జ్యోతిబాపూలే చేసిన కృషి అనన్య సామాన్యమైనదని అన్నారు. అనేక అవరోధాలు, అవమానాలు ఎదురైనప్పటికీ ఏ మాత్రం వెరువకుండా పూలే నాటి సాంఘిక దురాచారాలను తుదముట్టించేందుకు ఎంతగానో శ్రమించినారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జ్యోతి, ఉత్సవ



సభా నిర్వహణ కమిటీ కన్వీనర్లు పిండిప్రోలు రామ్మూర్తి, మేకల సుగుణరావు, కత్తి నెహ్రూగౌడ్, బత్తిని మధు, డాక్టర్ కె.వి. కృష్ణారావు, బొమ్మా రాజేశ్వరరావు, చిలకల వెంకట నర్సయ్య, పెరుగు వెంకట రమణ, వల్లెపు సోమరాజు, జక్కుల వెంకట రమణ, దుంపటి నగేష్, సైదారావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## బీఎస్పీ జిల్లా ఇంఛార్జ్‌గా పి.సి. స్వామి నియామకం

ఖమ్మం, ఏప్రిల్ 11 (ప్రభాతవార్త):



బహుజన సమాజ్ పార్టీ ఖమ్మం జిల్లా ఇంఛార్జ్‌గా డాక్టర్ పి.సి. వీరస్వామిని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ నియమించారు. ఖమ్మంజిల్లాలో బహుజన సమాజ్ పార్టీని ఇప్పటి వరకు విస్తరించడంలో వీరస్వామి ముఖ్య భూమిక పోషించారన్నారు. రాబోయే రోజుల్లో జిల్లాలో ఆధిపత్యం పార్టీలకు ధీటుగా పార్టీని పటిష్టపరిచేందుకు పనిచేయాలని సూచించారు. రాష్ట్రంలో, జిల్లాలో అనేక ఉద్యమాలు, పోరాటాలు చేసిన అనుభవం ఆయనకు ఉన్నదని, జిల్లాలో ఐదు అసెంబ్లీ స్థానాలు గెలుపే ధ్యేయంగా బహుజనులను ఐక్యం చేసేందుకు పూర్తిస్థాయిలో పనిచేస్తామని తెలిపారు. జిల్లాలో అత్యధిక సంఖ్యలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఉన్నారని, వీరిని మహనీయుల ఆశయాలతో మాయావతి నాయకత్వం, ఆమె చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, ఆర్ఎస్పీ త్యాగం, పట్టుదల గురించి ప్రజలకు వివరించి, వారిలో చైతన్యం కల్పిస్తామని అన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

ఖమ్మం, ఏప్రిల్ 11 (ప్రభాతవార్త):



మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని మంగళవారం బి.ఆర్. అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షులు లింగాల రవికుమార్ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఖమ్మంలోని పలు ప్రాంతాల్లో జరిగిన పూలే జయంతోత్సవాల్లో రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ.. జ్యోతిరావు పూలే కులవ్యవస్థకు, మూఢ నమ్మకాలకు, సాంఘిక అసమానతలకు వ్యతిరేకంగా ఉద్యమించారన్నారు. తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి మహిళలకు, అనాథ బాలబాలికలకు విద్యను అందించారని, సామాజక చైతన్యం కోసం నిరంతరం పోరాడిన మహనీయుడని, వారి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 11 (ప్రభాతవార్త):



మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతిని పురస్కరించుకొని ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల శ్రీ శ్రీ సర్కిల్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెనుకపడిన తరగతుల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేయర్ పునుకొల్లు నీరజ ముఖ్య అతిథిగా హాజరై పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వెనుకబడిన తరగతుల కులాల అభ్యున్నతికై మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన సేవలు మరువలేనివని అన్నారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతే సీఎం కేసీఆర్ ఆకాంక్ష అని, ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం బీసీల సాధికారతకు చేస్తున్న కృషిని వివరించారు. అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, బీసీ వెల్ఫేర్ అధికారులు, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, జిల్లా బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో ప్రవేశం కొరకు కామన్ ఎంట్రన్స్ పరీక్ష

ఖమ్మం విద్యావిభాగం, ఏప్రిల్ 11 (ప్రభాతవార్త):

2023-24 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు మోడల్ స్కూల్లో చేరుటకు తెలంగాణ మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో కామన్ ఎంట్రన్స్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖాధికారి ఇ. సోమశేఖరశర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 6వ తరగతి విద్యార్థులకు ఏప్రిల్ 16న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, 7 నుండి 10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

## ట్రేడ్ లైసెన్స్‌ను పటిష్టంగా అమలు చేయాలి

### - మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి

ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 11 (ప్రభాతవార్త):



ట్రేడ్ లైసెన్స్‌ను పటిష్టంగా అమలు చేయాలని మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన కంప్యూటర్, శానిటరీని ఆదేశించారు. ప్రతి శానిటరీ ఇన్‌స్పెక్టర్ ట్రేడ్ లైసెన్స్‌ను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. షాపు లైసెన్స్లో తీసుకున్న వారు ఈనెల 15 నుంచి 30వ తేదీ వరకు ఆన్‌లైన్లో రెన్యువల్ చేసుకోవాలని, ఆ విధంగా రెన్యువల్ చేసుకోని పక్షంలో వారు ఏప్రిల్, మే, జూన్ 30వ తేదీ వరకు మొత్తం మూడు నెలలకు గాను 25 శాతం పెనాల్టీ కట్టాల్సి ఉంటుందన్నారు. షాపు ఫీజు 1000 రూపాయలు ఉండగా దానికి పెనాల్టీ 250 కలిపి మొత్తం 1250 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. జూన్ 30 వరకు కూడా రెన్యువల్ చేసుకోని పక్షంలో వారికి జూన్ తర్వాత 50 శాతం పెనాల్టీతో లైసెన్స్ కట్టాల్సి ఉంటుందన్నారు.

## పేద ప్రజలందరికీ ఇండ్ల పట్టాలు మంజూరు చేయాలి

### - ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 11 (ప్రభాతవార్త):



రామన్నపేట, దానవాయిగూడెం, కైకొండాయిగూడెం డివిజన్‌లలో గత కొన్ని సంవత్సరాలుగా నివాసం ఉంటున్న పేద ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, జీవో నెం.58,59 క్రింద ఆన్‌లైన్ చేసుకున్న వారందరికీ ఇండ్ల పట్టాలు మంజూరు చేయాలని పాలేరు శాసన సభ్యులు కందాళ ఉపేందర్‌రెడ్డి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్‌ను కోరారు. మంగళవారం కలెక్టర్ పుట్టినరోజు సందర్భంగా సమీకృత భవనం నందు ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

### - మేయర్ పునుకొల్లు నీరజ

ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 11 (ప్రభాతవార్త):

కంటి వెలుగు శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని నగర మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. మంగళవారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 40వ డివిజన్‌లో మోమినన్ పాఠశాల నందు ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని మేయర్ నీరజ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ దోరేపల్లి శ్వేతతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. ఈ కంటి వెలుగు శిబిరం డివిజన్ ప్రజలకు 10 రోజుల పాటు అందుబాటులో ఉంటుందని, దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ కంటి పరీక్ష చేయించుకోవాలని, అవసరమైన వారికి అద్దాలు అందజేయడంతో పాటు ఆపరేషన్ అవసరం ఉన్న వారికి ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ అమృతమ్మ, వైద్యులు మల్లయ్య, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# కార్పోరేట్ కళాశాలకు ధీటుగా

**-అన్ని వసతులతో కూడిన భవన నిర్మాణం**

**-భద్రాచలం ఐటీడీఏ పీవో గౌతం పోట్రూ**

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్11:*

గిరిజన విద్యార్థులకు కార్పోరేట్ కళాశాలకు ధీటుగా అన్ని రకాల హంగులు, వసతులతో కూడిన కళాశాల భవనాన్ని నిర్మించడం జరుగుతుందని భద్రాచలం ఐటీడీఏ పీవో గౌతం పోట్రూ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలో టీడబ్ల్యూయూఆర్‌జేసీ బాలికల కళాశాల ఎదుట రూ.2కోట్ల 70లక్షల వ్యయంతో నిర్మించనున్న ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థినులకు సౌకర్యవంతంగా క్లాసుల్లో ఉండి చదువుకునేందుకు తరగతి



గదులు అనుకూలంగా నిర్మించాలని డార్మెంటరీ సపరేట్‌గా ఉండాలని, కళాశాలలో అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించే విధంగా ప్రతిపాదనలు రూపొందించి భవనం నిర్మించాలన్నారు. ఎక్కడా కూడా భవనం చుట్టూ నీరు నిల్వ కుండా ఏర్పాట్లు చేయాలని, విద్యార్థినీలకు సౌకర్యవంతంగా ఉండేలా టాయ్‌లెట్‌లు, బాత్‌రూమ్‌లు నిర్మించాలన్నారు. కళాశాల చుట్టూ తప్పనిసరిగా ప్రహరీ గోడ నిర్మించాలని, వాచ్‌మెన్ గది నిర్మాణం కూడా చేపట్టాలన్నారు. అన్ని రకాలుగా కళాశాల భవన నిర్మాణం పకడ్బందీగా ఉండాలన్నారు. రూ.5 కోట్లతో తయారు చేసే ప్రతిపాదనలో డైనింగ్ హాల్, క్రీడా స్థలం, తరగతి గదులు వేరు వేరుగా ఉండేలా చూడాలన్నారు. ఎక్కడా మంచి నీటి సమస్య తలెత్తకుండా ఉండాలన్నారు. డ్రైనేజీ వాటర్ పొలాలకు ఇబ్బంది కలగకుండా పోయ్యేలా సపరేట్ మార్గం ప్రతిపాదనలో పొందుపరచాలని ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీకి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో, ఇంచార్జి ఆర్సీవో గురుకులం డేవిడ్ రాజ్, డీఈ రాములు, ఏఈ వెంకటేశ్వర్లు, కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి, ఆర్ఐ శ్రీనివాస్, సర్వేయర్ తిరుపతయ్య, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామాలయం ద్వితీయ వార్షికోత్సవానికి సూర్య ఆర్థికసాయం

*అశ్వాపురం,ఏప్రిల్11,ప్రభాతవార్త.*



అశ్వాపురంలోని రామాలయం ద్వితీయ వార్షికోత్సవం నిర్వహణకు ములుగు ఎమ్మెల్యే సీతక్క తనయుడు ధనసరి సూర్య 10వేల రూపాయలను మంగళవారం ఆలయ కమిటిసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటిసభ్యులు ఒరుగంటి బిక్షమయ్య, వేములపల్లి రమేష్, తలపునేని కొండలరావు, ముప్పవరపు సత్యనారాయణ, చిలకా వెంకటరామయ్య, బొల్లినేని సురేష్, దోసపాటి చింటూ పాల్గొన్నారు.

## క్వార్టర్స్ కౌన్సిలింగ్

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్11:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎంవీటీసీ కార్యాలయంలో మంగళవారం క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఏరియాలో ఖాళీగా ఉన్న ఆర్డీనరీ-డి, స్పెషల్-డీ, టీ-2 క్వార్టర్స్‌కు ఏరియా అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించి సీనియార్టీ ప్రకారం అర్హత ఉన్న ఉద్యోగులకు కేటాయించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## దానధర్మ ట్రస్ట్ ఆర్థిక సహాయం

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్11:*

మణుగూరు మండలం అన్నారం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన అక్కిన సత్యనారాయణ(70) అనే వృద్దుడు అంత్యక్రియలకు దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం ట్రస్ట్ చైర్మన్ గంటా రాధ రూ.5వేలు ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు.



## సిఐను తనిఖీ చేసిన కానిస్టేబుల్

**-పరీక్ష కేంద్రాలను పరిశీలించిన మణుగూరు సిఐ.ముత్యం రమేష్**

*మణుగూరు రూరల్,ఏప్రిల్ 11 ప్రభాతవార్త:*



మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని మాంటిసోరీ పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని మంగళవారం పరిశీలించేందుకు వెళ్లిన మణుగూరు సిఐ.ముత్యం రమేష్‌ను పరీక్ష హాల్ గేటు వద్ద డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ తనిఖీ చేశారు. సిఐ అయినా..పరీక్ష రాసే విద్యార్థి అయినా..ఎవరైనా సరే పరీక్షా హాల్లోకి వెళ్తున్నారంటే విధి నిర్వాహణలో భాగంగా క్షుణ్ణంగా తనిఖీ చేయడం డ్యూటీలో ఉన్న సిబ్బంది బాధ్యత. సిఐ సైతం అందుకు మినహాయింపు కాదని, నిరంభరంతగా తనిఖీ చేసుకోవచ్చని రెండు చేతులు పైకెత్తి కానిస్టేబుల్ బిక్కుకు సిఐ.ముత్యం రమేష్ సహకరించడం విశేషం. సిఐ అనే భావన లేకుండా డ్యూటీలో అందరూ సమానులేనని.అందుకు ఎవరూ మినహాయింపు కాదని నిరూపిస్తూ కానిస్టేబుల్‌కు తనిఖీ చేసుకునేందుకు సహకరించడం అందరీని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మాంటిసోరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆయన ఆకస్మీకంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని పరీక్ష నిర్వాహకులకు సూచించారు. చివరి రోజు కావడంతో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్ష సజావుగా జరిగేలా చూడాలన్నారు.

## న్యూట్రిషన్ కిట్స్‌తో రోగ నిరోధక శక్తి పెరుగుతోంది

**- డాక్టర్ శివకుమార్**

*మణుగూరు రూరల్,ఏప్రిల్ 11 ప్రభాతవార్త:*

న్యూట్రిషన్ కిట్స్‌తో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ శివకుమార్ అన్నారు. మంగళవారం ప్రధానమంత్రి టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రాజ్యసభ సభ్యులు పార్ధసారథిరెడ్డి సరఫరా చేసిన న్యూట్రిషన్ కిట్స్‌లను మణుగూరు పరిధిలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన టీబి వ్యాధిగ్రస్తులకు వైద్యులు శివకుమార్ అందచేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి సిబ్బంది, ఎన్‌టిఈపి స్టాఫ్ పాల్గొన్నారు.




## ముత్యాలమ్మ గుడి నిర్మాణం నిలిపివేయాలి

**-మణుగూరు ఎంపీడీవోకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సంఘం నాయకులు వినతి**



*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్11:*

మణుగూరు మండల కేంద్రంలోని సమితి సింగారం గ్రామపంచాయతీ ఎదురుగా ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద స్థలంలో అక్రమంగా ముత్యాలమ్మ గుడి నిర్మాణం జరుపుతున్నారని వెంటనే దాన్ని నిలిపివేయాలని కోరుతూ మణుగూరు మండల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సంఘం నాయకులు మంగళవారం మణుగూరు ఎంపీడీవోకు, తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రాలు అందజేశారు. మణుగూరు పట్టణంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం తొలగించే సమయంలో అన్ని రాజకీయ పార్టీల దళిత సంఘాలు, అంబేద్కర్ సంఘం నాయకులతో అధికారులు, ప్రజాప్రతినిధులు కొందరూ చర్చించి విగ్రహాన్ని సమితి సింగారం గ్రామ పంచాయతీ ఎదుట ఉన్న స్థలంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అంబేద్కర్ సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని సమితి సింగారం పంచాయతీ కార్యాలయం వద్దకు తరలించి త్వరలోనే విగ్రహ ఆవిష్కరణ చేయనున్నట్లు తెలిపారు. ఇప్పుడు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసిన స్థలం లోనే అంబేద్కర్ విగ్రహం పక్కన కొందరు ఉద్దేశ్యపూర్వకంగా ముత్యాలమ్మ గుడి నిర్మాణం చేపడుతున్నారని తక్షణమే నిలిపి వేయాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు వారు తెలిపారు. నల్లగట్ల రఘు, పప్పుల మణిబాబు, నైనారపు నాగేశ్వరరావు, సిద్దల తిరుమలరావు, పాకా వెంకటేశ్వర్లు, పీకా మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించాలి

**-మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్11:*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఈనెల 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించాలని మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్ అన్నారు. ఆయన సోమవారం రాత్రి స్థానిక జీఎం కార్యాలయంలో ఏరియా ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులతో అంబేద్కర్ జయంతి వేడుకల నిర్వహణపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సింగరేణి సంస్థ ఆధ్వరంలో అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఏరియా అధికారులు ఎస్.రమేష్, రాముడు, పర్సనల్ ఆఫీసర్ వి.రామేశ్వరరావు, డీవీఎస్ఎన్ ప్రవీన్, ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మున్టే పొంగులేటి మీద కాదు.. నా మీద పోటీ చేయ్..

**- ఏఎంసీ ఛైర్మన్ హరిసింగ్‌కు జెడ్పీ ఛైర్మన్ కోరం సవాల్ - చదువుంటే కాదు.. సంస్కారం ఉండాలి**
**- జిల్లాలో గెలిచిన వారంతా బీఆర్ఎస్ నుంచి గెలిచారా- రాజీనామా చేసి మళ్లీ గెలవమనండని కోరం డిమాండ్**

**- విలేకరుల సమావేశంలో కోరం కనకయ్య**




ఇల్లెందు, ప్రభాతవార్త :
ఇల్లెందు ఏఎంసీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్ నాయక్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీద కాదని దమ్ముంటే తన మీద ఇల్లెందు నుంచి పోటీ చేయమని జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య సవాల్ విసిరారు. ఇల్లెందు జేకే కాలనీలోని తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఁ మాట్లాడారు. జిల్లాలో గెలిచిన ఎమ్మెల్యేలందరూ టీఆర్ఎస్ నుంచి గెలిచారా అని ప్రశ్నించారు. విద్యావంతుల పేరుతో మాట్లాడే పద్దతి మార్చుకోవాలని హితవు పలికారు. చిల్లర వేశాలు, చిల్లర మాటలు పనికి రావని అన్నారు. విద్యతో పాటు విజ్ఞానం ఉండాలన్నారు. దొరబాబులాగా గడిలో కూర్చొని వచ్చిన వారికి అందుబాటులో రాకుండా ఉండటం కాదని, దమ్ముంటే తన సతీమణిని పక్కకు పెట్టి తాను తన మీద పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు. పట్టణ ప్రజలకు వ్యవహారం మొత్తం తెలుసని, రాత్రి ఒక మాట, పలగలొక మాట ఉంటుందన్నారు. భూదందాలపై తాను రడీగా ఉన్నానని, ఎక్కడ చేశానో చూపించాలన్నారు. ఆర్అండ్ఆర్ కాలనీలో 200 గజాలు పేదల భూమిని ఆక్రమించి రెండు ఫ్లోర్లు కట్టుకొన్నది ఎవరని ప్రశ్నించారు. ఎన్నికల వ్యాపారం కోసం మధ్యలో వచ్చే వారం కాదని, తాను 1987లోనే రాజకీయాల్లోకి వచ్చానని, తెలిపారు. జూపల్లి కృష్ణారావు 2011లో తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేశారని, ఆయనలా పదవికి రాజీనామా చేయించగలరా అన్నారు. ఇప్పటికీ ఆరు నెలల సమయం ఉంది రాజీనామా చేయొచ్చని తెలిపారు. తాను రాజకీయాల్లోనే ఉంటూ సేవ చేశానని, ఏ గ్రామానికి ఎంత చేశారో చెప్పుతారా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా వచ్చే అభివృద్ధి నిధులు తాను ఉన్నప్పుడు వచ్చాయి. ఇప్పుడు వస్తున్నాయి, అది కాకుండా ఇంకా ఏ అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. నాలుగేళ్ల కాలం క్రితం తన ఆస్తులేంటి, ఇప్పుడున్న ఆస్తులేంటని స్పష్టం చేయాలని, టేకులపల్లి సంపాదన, కేవోసీ సంపాదన, ఉద్యోగుల నుంచి తీసుకున్నది అన్ని బయటకు తెలపాలన్నారు. ఇప్పుడు కట్టే ఆస్పత్రి స్థలం ఎస్సైన్ మెంట్ స్థలమని, దానిని కబ్జా చేసి మొదట పాఠశాల, ఆ తర్వాత ఆస్పత్రి కట్టి ఫౌండేషన్ పేరు పెట్టారని కోరం కనకయ్య ఆరోపించారు. ఇల్లెందు పట్టణానికి తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో తీసుకొచ్చిన నిధులు ఆ సమయంలో ఎన్నికల కోడ్ రావడంతో ఆ పనులు ఆగి, తర్వాత ప్రారంభం అయ్యాయని, ఆయన ఇప్పుడుతాము తెచ్చామని చెప్పుకుంటున్నారని కనకయ్య తెలిపారు. సీతారామ ప్రాజెక్టు విషయంలో ముఖ్యమంత్రి ఇక్కడ శంకుస్థాపన చేసి ఇక్కడి ప్రజలకు మోసం చేశారని ఆరోపించారు. ప్రజాక్షేత్రం చూసుకుందామంటూ సవాల్ విసిరారు. విలేకరుల సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్ పత్తి స్వప్న, సర్పంచులు పాయం స్వాతి, పాయం లలిత, తాటి చుక్కమ్మ, పూనెం కవిత, కోరం ఉమా, బోడ నిరోషా, ఎంపీటీసీలు మండల రాము, పూనెం సురేందర్, పాయం కృష్ణప్రసాద్, తాటి యశోద, బియ్యని రజిని, బానోత్ పూర్ణ, ఉప సర్పంచులు తాటి రాంబాబు, వల్లపు ఎల్లయ్య, వార్డు సభ్యులు ఊరుగొండ ధనుంజయ్, బానోత్ శారద, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ భూక్య నాగేశ్వరరావు, మాజీ ఆత్మ కమిటీ ఛైర్మన్ మూతి కృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాటి బిక్షం, యాకూబ్‌పాషా, మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, గుగులోత్ నాగార్జున, పత్తి రంజిత్, కాకటి భార్గవ్, రావూరి సతీష్‌లు పాల్గొన్నారు.

# టేకులపల్లి జెడ్పీటీసీగా మళ్లీ పోటీ చేయ్.. డిపాజిట్ రాకుండా ఓడిస్తా

**-ముందు రాజీనామా చేసి మాట్లాడాలి.. - హరిప్రియంటే కనకయ్య భయం..**
**- విలేకరుల సమావేశంలో ఏఎంసీ ఛైర్మన్ హరిసింగ్‌నాయక్**



ఇల్లెందు, ప్రభాతవార్త :
జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య తన పదవులకు రాజీనామా చేసి, టేకులపల్లి జెడ్పీటీసీగా తనపై పోటీ చేసి కనీసం డిపాజిట్ కూడా రాకుండా ఓడిస్తానని ఇల్లెందు మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్ సవాల్ విసిరారు. ఇల్లెందులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అంటే కోరం కనకయ్యకు భయమని, అందుకే తనను పోటీ చేయాలని మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఓడిపోతే ప్రస్తుత ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ దగ్గరుండి జెడ్పీటీసీగా గెలిపిస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ దీవెనలతో జెడ్పీ ఛైర్మన్ అయిన విషయం మరిచి పోవద్దని గుర్తు చేశారు. అంతే కాకుండా పదవులను అనుభవించిన పార్టీని ఓడిస్తానని మాట్లాడటం సిగ్గుచేటన్నారు. కబ్జాల గుర్తించి కోరం కనకయ్య కుటుంబ సభ్యుల పేరుపై వందల ఎకరాల భూమి ఎలా వచ్చిందని ప్రశ్నించారు. కోరం కనకయ్య నీతిగా రాజకీయాలు చేయాలని సూచించారు. దారపాడు ఓసీలో భూములు ఎవరు రాయించుకున్నారో తెలుసని ఆరోపించారు. 2012లో కోయగూడెం ఓసీ లారీ యజమానులను చీల్చి అక్రమ వసూళ్ల దందాకు తెరలేపింది ఎవరో అందరికీ తెలుసన్నారు. 2014 ఎన్నికల్లో అభివృద్ధి కొరకు అధికార పార్టీలో చేరిన కోరం కనకయ్య నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి ఉంటే 2018లో ఎందుకు ఓడిపోయారో తానే ఆలోచించుకోవాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కొరకు రూ.100 నుంచి రూ.150 కోట్లు తీసుకు వస్తే ఎందుకు ప్రారంభోత్సవాలు చేయలేదని, కమీషన్ ఇవ్వలేదనా అని ప్రశ్నించారు. అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేసే జిల్లాలోని ఎమ్మెల్యేల గురించి మాట్లాడే నైతిక హక్కు కనకయ్యకు లేదన్నారు. కోరం కనకయ్య గమ్యం లేని ప్రయాణాన్ని ఎంచుకున్నాడని ఎద్దేవా చేశారు. ఇల్లెందు నియోజకవర్గ అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్దమా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే తండ్రి తన మామ బాదావత్ సీతారాములు భూమి జోలికి వస్తే తాను పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై పోటీ చేసి గెలుస్తానని సవాల్ చేశారు. న్యాక్ అంటే ఏమిటో తెలియాని వ్యక్తి ఇష్టానుసారంగా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యేకి వచ్చే ఆదరణ చూసి ఓర్వలేక కనకయ్య మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. టేకులపల్లిలోని ప్రజా వైద్యశాలలో మొదటి పేషెంట్ నువ్వేనని కోరంను ఉద్దేశించి అన్నారు. ఇకనైనా కోరం దిగజారుడు రాజకీయాలు మానుకోకావాలని హరిసింగ్‌నాయక్ హితవు పలికారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి పులిగండ్ల మాధవరావు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు నాదెండ్ల శ్రీనివాస్‌రెడ్డి, పరుచూరి వెంకటేశ్వర్లు, నాయకులు చీమల సత్యనారాయణ, బానోత్ కిషన్‌నాయక్, పెండ్యాల హరికృష్ణ, మురళి, కుంట నవాబ్, కౌన్సిలర్ జేకే శ్రీనివాస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతీరావు పూలేకు నివాళి



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :
ఇల్లెందు పట్టణంలో జ్యోతీరావు పూలే 197వ జయంతిని జై భారత్ బీసీ పోరాట వేదిక, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జై భారత్ బీసీ పోరాట వేదిక, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇల్లెందు నుంచి ఎన్నికైన జోడు వీరన్నను శాలువాలతో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవునూరి గణేష్ ఆధ్వర్యంలో కిన్ టైలర్ నాగేశ్వరరావు, డాక్టర్ సత్యనారాయణ, ఐలయ్య, భాస్కర్, విద్యాసాగర్, దనసరి రామమూర్తి, దాస్యం సురేందర్ బాబులు వీరన్నను సత్కరించారు. ఈసందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.




## అందరం కలిసి పనిచేస్తే గుర్తింపు వస్తుంది: దమ్మాలపాటి



ఇల్లెందు, ప్రభాతవార్త :
ఇల్లెందు మున్సిపల్ కార్యాలయ సిబ్బందితో మంగళవారం మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కమీషనర్ అంకుషావలిలు రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ నూతన ఆర్థిక సంవత్సరంలో చేపట్టాల్సిన పనులను ప్రణాళికా బద్దంగా ముందుకు సాగాలని, దిశా నిర్థేశం చేశారు. పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సకాలంలో సేవలు అందించాలని కోరారు. స్వయం కృషితో పని చేస్తు గుర్తింపు వాటంతటవే వస్తాయని అన్నారు. సమిష్టి కృషి చేసి రాబోయే రోజుల్లో మరిన్ని అవార్డులు తీసుకోవాలని తెలిపారు. గత సంవత్సరం జనవరి నాటికి 60 శాతం పన్ను వసూలు పూర్తి అయిందని, ఈ ఏడాది 90 శాతం పూర్తి చేసే విధంగా ప్రణాళిక సిద్దం చేసుకోవాలని అధికారులకు తెలిపారు. కార్యాలయ సిబ్బంది పని వేళలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎకౌంట్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్, శానిటరీ ఇన్స్‌స్పెక్టర్ రాధాకృష్ణ, టీపీవో సతీష్, జూనియర్ అసిస్టెంట్లు, జవాన్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేత



ఇల్లెందు, ప్రభాతవార్త :
సింగరేణి ఇల్లెందు ఏరియా నుంచి కారుణ్య నియామకాల్లో భాగంగా మెడికల్ అన్ఫిట్, డెత్ కార్మికుల వారసులకు మంగళవారం జీఎం కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ సింగరేణిలో ఉద్యోగం రావడం అదృష్టంగా భావించాలని ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలని, భూగర్భ గనుల్లో పనిచేస్తే నైపుణ్యత పెరుగుతుందని, పని ప్రదేశంలో ఎల్లప్పుడూ రక్షణతో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని సంబంధిత అధికారులు తెలిపిన రక్షణ సూత్రాలు నియం పాటిస్తూ సంస్థ పురోగ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఉద్యోగంలో చేరిన యువత ప్రస్తుత పరిస్థిఉలకు అనుగుణంగా పనిలో నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలన్నారు. వారసత్వంగా అందించిన తల్లిదండ్రులను, కుటుంబాన్ని పోషించాలని తెలిపారు. రామగుండం-1 భూగర్భగనిలో పనిచేసేందుకు ఉద్యోగ ఉత్తర్వులు అందజేశారు. కార్యక్రమంలో అధికారుల సంఘం అధ్యక్షుడు పంజాల శ్రీనివాసు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, సీనియర్ అసిస్టెంట్ జి.రవి పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు




ఇల్లెందు, ప్రభాతవార్త :
సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జీఎం ఎం.షాలేమురాజు ఆదేశంతో రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ 132వ జయంతి సందరభంగా సింగరేణి పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 8,9,10 విద్యార్థులకు స్వాతంత్ర్య పోరాటంలో అంబేడ్కర్ యొక్క పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలలో పాల్గొని గెలిచిన విద్యార్థులకు తగు బహుమతులు అందిస్తామని అధికార ప్రతినిధి తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిప్పర్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు జి.ధనలోక్ష్మి, ఎ.రాజాగౌడ్‌లు పాల్గొన్నారు.

# 'హమ్మయ్య' జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు..!

## 12,474 మంది విద్యార్థుల హాజరు

## 59 మంది గైర్హాజరు

*అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:*
పబ్లిక్ సర్వీస్ కమీషన్ పేపర్ లీకేజీ కుంభకోణం అనంతరం అనేక రకాలైన, అధికార పరమైన, రాజకీయ పరమైన ఆరోపణలు, అత్యవసర పరిస్థితుల పరిణామంలో ఈ ఏడాది 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగానే ముగిసాయని చెప్పుకోవాలి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా కేటాయించబడిన 70 పరీక్షా కేంద్రాలలో 12533 మంది విద్యార్థులకు గాను 12,474 మంది హాజరు కాగా 59 మంది గైర్హాజరు అయ్యారు. అదే విధంగా ప్రైవేట్ విద్యార్థులకు ఏర్పాటు చేయబడిన రెండు ప్రత్యేక సెంటర్‌లలో నలుగురు విద్యార్థులు హాజరు కాగా మరో నలుగురు విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఆధ్వర్యంలో రాష్ట్రం నుండి వచ్చిన జిల్లా అబ్జర్వర్ ఎం శ్రీనివాసరావు నేతృత్వంలో ఈ పరీక్షలు నిర్వహణకు గాను పోలీస్, రెవెన్యూ, మండల పరిషత్, మున్సిపల్ మరియు ఫారెస్ట్ అదికారుల సమన్వయ సహకారంతో జిల్లా వ్యాప్తంగా ఎక్కడ ఎలాంటి ఆటంకం లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు ముగిసాయి. జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ నేతృత్వంలో ఐదు ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేసి వారితో పాటు రెవెన్యూ, పోలీస్, మండల పరిషత్ అధికారులతో కలిసి నిరంతర పర్యవేక్షణ కొనసాగించారు. 70 పరీక్షా కేంద్రాలు అదనంగా మరో రెండు కలిసి 72 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు సజావుగా సాగేందుకు అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్



గవర్నమెంట్ ఎగ్జామినేషన్ ఎసిజిఇ మాధవరావు, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ నిరంతర సూచనలు, సలహాలు చేస్తూ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చేసిన ముందస్తు ప్రణాళిక సత్‌ఫలితాలు సాధించింది. ఇదిలా ఉంటే పరీక్ష ప్రారంభమైన మొదటి రోజు నుండి రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో జరిగిన సంఘటనలు ఈ పరీక్షల నిర్వహణల పట్ల కొన్ని మంచి ప్రభవాలను, మరికొన్ని చెడు ప్రభావాలను బహిర్గతం చేసేలా వ్యక్తమైంది. తొలి రోజు సంఘటనతోనే రాష్ట్ర వ్యాప్తంగా ఉలిక్కి పడగా మరుసటి రోజు హిందీపేపర్ లీకేజీ వార్త సంచలనం సృష్టించడం ఇటు పరీక్ష కేంద్రాల ఇన్విజిలేటర్‌లకు పరీక్షల నిర్వహణలకు జిల్లా బృందానికి పోలీస్ రెవెన్యూ అధికారులకు తలనొప్పిగా మారింది. అదికారులు ఎప్పటి కప్పుడు నిబంధనలు సడలిస్తూ తాజా ఉత్తర్వులను జారీ చేయడం, పరీక్షా కేంద్రాలలో అదనంగా ఉండే రిలీవర్‌లను కేంద్రాల నుండి విడుదల చేయడం వంటి నిర్ణయాలు పరీక్ష నిర్వహణ పట్ల కొంత అసహనానికి గురిచేశాయి. అదే విధంగా పోలీస్ యంత్రాంగం పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినప్పటికి సోమవారం ఓ పరీక్ష కేంద్రం వద్ద జరిగిన సంఘటనను ఆధారంగా చేసుకొని ఆఖరి



రోజైన మంగళవారం అనగా సోషల్ పరీక్ష రోజు పరీక్షా కేంద్రాల వద్ద మహిళా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయడం కొసమెరుపుగా మిగిలింది. ఏది ఏమైనప్పటికి అనేక విపత్కర పరిస్థితుల నుండి ఆరు రోజుల పరీక్షల నిర్వహణ అటు విద్యార్థులతో పాటు ఇటు అధికారులకు కూడా దిన దిన గండం నూరేళ్ళ ఆయుష్షు అనే చందానా ఎలాంటి మాస్‌కాపీయింగ్ కేసులు, డిబార్‌లు, అధికారులపై చట్టపరమైన చర్యలు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు ముగిసి నందుకు జిల్లా వ్యాప్తంగా అందరూ హమ్మయ్య అని ఊపిరి పీల్చుకున్నారు.

అందరికి కృతజ్ఞతలు: డిఇఓ సోమశేఖర్ శర్మ
గౌరవ జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఆదేశాల మేరకు వారి సూచనలు, సలహాలు పాటిస్తూ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన 10వ తరగతి పరీక్షల నిర్వహణకు గాను సహకరించిన అధికార యంత్రాంగానికి ప్రత్యేక పర్యవేక్షణ బృందాలకు మండల విద్యాశాఖ అధికారులకు జిల్లా విద్యాశాఖ అధికారి ఇ సోమశేఖర శర్మ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా జిల్లా వ్యాప్తంగా విద్యార్థులంతా ఉత్తమ ఫలితాలతో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

# పేటలో టిసేవ్ లోగో ఆవిష్కరణ

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*
వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పిలుపు మేరకు నిరుద్యోగుల సమస్యల పరిష్కారంలో భాగంగా టిసేవ్ కార్యక్రమాన్ని రూపొందించింది. ఈ క్రమంలో మంగళవారం మండల కేంద్రం అశ్వారావుపేట రింగ్‌రోడ్ సెంటర్‌లో గల వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షులు సోయం వీరభద్రం ఆధ్వర్యంలో టిసేవ్ లోగో ఆవిష్కరించారు. కాగా ముందుగా రింగ్‌రోడ్ సెంటర్‌లో గల జ్యోతిబాపూలే, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, తెలంగాణ తల్లి, వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం టి సేవ్ లోగో ఆవిష్కరించి సోయం వీరభద్రం మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నీళ్ళు, నిధులు,



నియామకాల పేరుతో, ఎంతోమంది బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాయమాటల ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. ఎన్నికలలో ఇంటికో ఉద్యోగం లేని ఎడల నిరుద్యోగులకు రూ.3016లు ఇస్తామని గద్దెనెక్కి వాటిని పక్కటన పెట్టేశారని అన్నారు. రాష్ట్రంలో పరీక్ష పేపర్‌ల లీకేజీ బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యమేనని ఆరోపించారు. పరీక్ష పేపర్‌ల లీకేజీ



విషయంలో అటు బిజెపి, ఇటు బిఆర్ఎస్‌లు నాటకాలు ఆడుతున్నాయన్నారు. 2023 ఎన్నికల్లో నిరుద్యోగులు మీకు బుద్దిచెప్పే రోజులు త్వరలోనే ఉన్నాయని అన్నారు. నిరుద్యోగుల పక్షాన వైఎస్ఆర్‌టిపి పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరి రాంబాబు, పెంకి వెంకటేశ్వర్లు, సోయం కృష్ణ, ఊకే మోహన్‌రావు, కునుసోత్ రమేష్, ఏసుపాదం, శ్రీరామమూర్తి, సోయం సత్యనారాయణ, జోగారావు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పేటలో జ్యోతిబాపూలే 197వ జయంతి వేడుకలు

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*
సంఘ సంస్కర్త జ్యోతిబాపూలే 197వ జయంతి వేడుకలను మండల కేంద్రం అశ్వారావుపేటలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రింగ్ రోడ్ సెంటర్‌లో గల జ్యోతిబాపూలే విగ్రహానికి బిసి సంఘ నాయకులు, పలు రాజీకీయ పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల బిఆర్ఎస్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుతో కలిసి మెచ్చా స్వగ్రామంలో జ్యోతిబాపూలే జయంతిని నిర్వహించారు. ఈ క్రమంలో గొప్ప సంఘ సంస్కర్తగా ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

**మండల పరిషత్ కార్యాలయంలో:**
స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే జయంతిని నిర్వహించారు. ఈ క్రమంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ వివక్షలేని సమానత్వ సమాజం కోసం జీవితాంతం శ్రమించిన గొప్ప సామాజిక తత్వవేత్త పూలే అని అన్నారు. సంఘ సంస్కర్తగా, వర్ణ వివక్ష వ్యతిరేక పోరాటానికి బాటలు వేసిన మహనీయుడు పూలే అని వారిని స్మరించుకున్నారు. 2014కు ముందు పూలే ఆశయాలకు వ్యతిరేకంగా రాష్ట్రంలో పాలన కొనసాగితే 2014 తరువాత కెసిఆర్ సారధ్యంలో పూలే ఆశయాలను కొనసాగిస్తూ రాష్ట్రంలో విన్నూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి అమలు చేయడం జరిగిందన్నారు. సబ్బండవర్ణాల సాధికారత, సంక్షేమానికి కెసిఆర నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషి దేశానికే



ఆదర్శంగా నిలిచిందన్నారు. వెనుకబడిన వర్గాల విద్యాభివృద్ధి కోసం బిసి గురుకులాలను ప్రవేశపెట్టి నాణ్యమైన విద్య అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండి పుల్లారావు, సత్యవరపు సంపూర్ణ, మోహన్‌రెడ్డి, శ్రీనివాసరావు, చిన్నంశెట్టి సత్యనారాయణ, రాజశేఖర్, చంద్రమోహన్, రమణారావు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.




## దుర్భర పరిస్థితిలో దమ్మపేట ఆర్‌టిసి బస్టాండ్

## బస్టాండ్ పునరుద్దరణకు చర్యలు చేపట్టాలి

*దమ్మపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:*
మండల కేంద్రం దమ్మపేటలో గల ఆర్‌టిసి బస్టాండ్ దుర్భర స్థితిలో అద్వానంగా తయారైందని మండల బిజెపి నాయకులు పేర్కొన్నారు. ఆర్‌టిసి బస్టాండ్ నిర్మించి 30 సంవత్సరాలు కాగా గత కాంగ్రెస్, టిడిపి ప్రభుత్వాల హయాంలో కొంత మెరుగ్గానే ఉండగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన 9 సంవత్సరాల కాలం నుండి బస్టాండ్ పూర్తిగా నాశనమైందని అన్నారు. బస్టాండ్‌లోకి బస్సులు రాకపోగా బస్టాండ్ ప్రాంగణం అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందని పేర్కొన్నారు. అయినా పట్టించుకునే నాధుడే లేడని అన్నారు. బస్టాండ్ పరిస్థితిపై పత్రికల్లో ఎన్నోసార్లు కథనాలు వచ్చినప్పటికి ఉపయోగం లేకుండా పోయిందన్నారు. దూర ప్రాంతాలకు వెళ్ళాలంటే రెండు కిలోమీటర్‌ల దూరంలో ఉన్న మందలపల్లి వెళ్ళి ఎక్కాల్సి వస్తుందన్నారు. కావున రవాణా శాఖ మంత్రి దమ్మపేట బస్టాండ్‌పై దృష్టి సారించి శుభ్రపరచి పునరుద్దరించాలని ప్రయాణీకులు ఇబ్బందులు పడకుండా సర్వీస్‌లు ఏర్పాటు చేయాలని బిజెపి మండల అధ్యక్షులు దారా నాగేశ్వరావు, విశ్వేశ్వరరావు, బాలాజీ, ముసుగు రమేష్, చెన్ను రామారావు, మల్లిఖార్జునరావు, కృష్ణవేణి కోరారు.

## రేషన్ షాప్‌లో 12రకాల వస్తువులు పంపిణీ చేయాలి

*దమ్మపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:*
రేషన్ దుకాణాల ద్వారా 12 రకాల వస్తువులు ఉచితంగా ఇవ్వాలనే అంశంపై ప్రగతిశీల యువజన సంఘం, ప్రగతిశీల మహిళ సంఘాల ఆధ్వర్యంలో మండల పరిధిలోని కొత్తూరు, పార్కెలగండి, పాకలగూడెం గ్రామాలలో మంగళవారం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. కాక వెంకటేష్, తెల్లం బంగారమ్మలు మాట్లాడుతూ రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు 12రకాల నిత్యావసర సరుకులు ఉచితంగా ఇవ్వాలని పివైఎల్, పిఓడబ్ల్యూలు డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న కార్యక్రమంలో నేడు ఇంటింటికి తిరిగి ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. పేదలకు ప్రభుత్వం నిత్యావసర సరుకుల ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా కేంద్ర ప్రభుత్వం 5 కేజీలు, రాష్ట్ర ప్రభుత్వం 5 కేజీలు కలిపి 10 కేజీల సన్న బియ్యం, వంట నూనె, కందిపప్పు, పెసర పప్పు, గోదుమపిండి, పంచదార, టిపొడి, ఉప్పు, కారం, పసుపు, చింతపండు, పల్లీలు, సబ్బులు తదితర వస్తువులు ఉచితంగా పంపిణీ చేయాలని అన్నారు. రేషన్ కార్డుల కోసం గత 4సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నా కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా కాలం వెళ్ళదీస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకీ పెంచుకుంటూ పోతూ సామాన్య ప్రజల నడ్డివిరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం అచ్చేదిన్ అని ఒకరంటే బంగారు తెలంగాణ అంటూ మరొకరు తెగ బాకాలూదుతున్నారన్నారు. ప్రజలకు ఆహారభద్రత కల్పించే ప్రణాళికలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో నాగేష్, చిన్ని రామలక్ష్మి, విజయ, సాంబ, వెంకట రమణ పాల్గొన్నారు.

## మాస్కులు తప్పనిసరి - ప్రియాంక

*అన్నపురెడ్డిపల్లి, ప్రభాతవార్త*
కరోనా కేసులు పెరుగుతున్న నేపద్యంలో ప్రజలు మాస్కులు ధరించాలని మండల వైద్యాధికారిణి ప్రియాంకకోరారు. మంగళవారం పంచాయతీ సర్పంచ్‌లకు, సెక్రటరీలకు కరోనా విస్తరించకుండా చేపట్టవలసిన చర్యలపైపలు సూచనలు చేశారు. పంచాయతీలలో శానిటేషన్‌తో పాటు



కరోనాపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు కూడా అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, శానిటైజర్‌లు వాడాలని, భౌతిక దూరం పాటించాలని, జ్వరం, జలుబు, దగ్గు లక్షణాలు ఉంటే సమీప ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాని, కోవిడ్ నిర్ధారణఅయితే ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఇచ్చే మందులు వాడాలని సూచించారు.

### ఘనంగా జ్యోతీరావు పూలే జయంతి వేడుకలు

మండలంలో జ్యోతీరావు పూలే జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం, యం.పి.డి.ఓ కార్యాలయాలతో పాటు పంచాయతీ కార్యాలయాలలో జ్యోతీరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి అధికారులు నివాళులు అర్పించారు. కోసం మార్గనిర్దేశం చేసిన మహనీయుడు పూలే అని, ఆయన ఆశయాలను కొనసాగించాని కోరారు.

# ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి

**-గ్రామ అధ్యక్షులే పార్టీ కథానాయకులు**

*కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 11*

గ్రామ పంచాయతీలలో సమస్యలను గుర్తించటమే గాకుండా ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయడంలో గ్రామ శాఖలదే ప్రదాన బాద్యత అని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, సీనియర్ నేత ముత్యాల సత్యనారాయణ అన్నారు మండల పార్టీ కార్యాలయంలో మంగళవారం 41 గ్రామశాఖ అధ్యక్షులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనాలతో గ్రామాల్లో పార్టీకి ఆదరణ పెరిగిందన్నారు గ్రామశాఖలు ఆయా పంచాయతీలలో చేసిన పనులను, చేయాల్సిన పనులను గుర్తించడమే గాకుండా పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాల్సిన బాధ్యత ఉందన్నారు.



పార్టీలో గ్రామ శాఖలే కీలకమని అధ్యక్షులే పార్టీకి కథానాయకులని అన్నారు. పార్టీ కోసం అహర్నిశలు పనిచేసి క్రమశిక్షణతో ఉండాలని వ్యక్తిగత స్వలాభం కోసం పనిచేయకూడదన్నారు. పనిచేసే ప్రతి కార్యకర్త నాయకులను పార్టీ గుర్తించుకుంటుందని సూచించారు. గ్రామశాఖలు పార్టీకి అన్ని విదాలుగా అండగా ఉండాలన్నారు. వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్‌ను రెండోసారి బారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. కారేపల్లిలో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి పదివేల మందితో నిర్వహిస్తామని అందరూ భాగస్వామ్యులై విజయవంతం చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో బిఆర్ఎస్‌కు తిరుగులేదని త్వరలోనే ఎన్నికలు వస్తున్న తరుణంలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కొన్ని గ్రామశాఖలకు సంబందించి వస్తున్న సమస్యలను ఆయా గ్రామాల్లో పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ప్రదాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, సింగరేణి వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, అడపా పుల్లారావు, మహిళా అధ్యక్షురాలు బానోతు పద్మావతి, మండల ఉపాధ్యక్షురాలు పప్పుల నిర్మల, మండల యూత్ అధ్యక్ష కార్యదర్శులు యర్రబెల్లి రఘు, బానోతు కోటి, రాంకిషోర్‌నాయక్, కార్యాలయ ఇంచార్జి తొగర శ్రీను, గ్రామ కమిటిల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నార

# గంగమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేకపూజలు

*కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 11*

సింగరేణి మండలం మాదారం పంచాయతీలో గల గంగమ్మ తల్లి దేవాలయంలో మంగళవారం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటి ఆధ్వర్యంలో పూజారి సురేంద్రశర్మ పర్యవేక్షణలో గంగమ్మతల్లికి జలాభిషేకం చేస్తూ పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు అనంతరం మహిళలచే ప్రత్యేక కుంకుమపూజ, హోమం నిర్వహించారు. భారీ సంఖ్యలో మహిళలు గ్రామస్తులు తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్ద ప్రసాదాలు





స్వీకరించారు. ఎంపిటిసి రూపా నాగేశ్వరరావులతో పాటు సర్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్, ఉపసర ్పంచ్ బాగం వెంకట అప్పారావు, బాగం నాగేశ్వరరావు, ఆలయ నిర్వహణ కమిటి సభ్యులు భట్టు సంగయ్య, నర్సయ్య, జడల వెంకటేశ్వరుతో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటిని విమర్శలు చేసే స్థాయి రాములునాయక్‌కు లేదు

**మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా**

*వైరా, ఏప్రిల్11,ప్రభాతవార్త:*

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీనివాసరెడ్డి నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి ప్రజలు బ్రహ్మరధం పట్టి పెద్ద ఎత్తున పాల్గొనడం చూసి బిఆర్ఎస్ నాయకత్వానికి మతిభ్రమించి అవాక్కులు చెవాక్కులు పేలుతున్నారని రాష్ట్ర మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ విమర్శించారు. వైరాలోని వాసవి కళ్యాణ మండపంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పొంగులేటి విమర్శించే అర్హత ఎమ్మెల్యే రాములునాయక్‌కి లేదని యద్దేవ చేశారు. పొంగులేటి ధన బలం కాదు, జనబలం అని స్పష్టం చేశారు. జనబలాన్ని చూసి తట్టుకోలేక బిఆర్ఎస్ నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే రాములునాయక్ గతాన్ని మొత్తాన్ని మరిచిపోయారని అన్నారు. వైరా నియోజకవర్గ ప్రజలు తెలివిగల వారని, ప్రస్తుత రాజకీయ పరిణామాలను గమనిస్తున్నారని చెప్పారు. రాములునాయక్ మాట్లాడిన ప్రతి మాటకు చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో వైరా అసెంబ్లీ నియోజకవర్గ పొంగులేటి అభ్యర్థిని బానోతు విజయబాయి,



వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, పొంగులేటి వర్గ నాయకులు మిట్టపల్లి నాగి, దార్న రాజశేఖర్, మత్స్య శాఖ అధ్యక్షులు షేక్ రహీం, ఫణితి సైదులు, మచ్చా రామారావు, కన్నెగంటి ఉస్సేన్, జాలాది రామకృష్ణ, పరస వెంకటేశ్, ఐలూరు మోహన్‌రెడ్డి, కృష్ణ, బొగ్గుల వాసిరెడ్డి, విజయ్, షేక్ షావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావుపూలే ఆశయాల సాధన కోసం పోరాడదాం

*వైరా, ఏప్రిల్11,ప్రభాతవార్త:*

స్వేచ్ఛ, సమానత్వంతో కూడిన సమసమాజాన్ని స్థాపించడానికి జీవితాంతం కృషి చేసిన మహాత్మా జ్యోతిరావుపూలే ఆశయాల సాధన కోసం ఐక్యంగా పోరాడతామని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యర్రా బాబు, సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వరనగ సభ్యులు భూక్యా వీరభద్రం అన్నారు. మంగళవారం బోడేపూడడి వెంకటేశ్వరరావు భవనం నందు సిపిఐ వైరా మండల కార్యదర్శి యామాల గోపాలరావు అధ్యక్షతన మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యర్రా బాబు, సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు



అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సామాజిక అసమానతలకు, మూఢనమ్మకాలకు, కుల అణిచివేతకు వ్యతిరేకంగా మహాత్మా జ్యోతిరావు పూలే జీవితాంతం పోరాటం చేశారని అన్నారు. మహిళలు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. మహిళలు అక్షరాస్యులు కావాలనే ధృడ సంకల్పంతో తన భార్య సావిత్రిబాయి పూలేని భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయునిగా తీర్చిదిద్దారని అన్నారు. కుల, మత, లింగ, ప్రాంత వివక్షత లేని సామాజిక ప్రజాస్వామ్యం సాధించడం భారతదేశానికి ముఖ్యం అని, మహత్తర సందేశం ఇచ్చిన మహాత్మా జ్యోతిరావు పూలేని తన గురువుగా భారత రాజ్యంగా నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ప్రకటించారని అన్నారు. పూలే ఆశించిన లక్ష్యాలు నేటికి నెరవేరని పరిస్థితి ఉందని, ఆయన ఆశయాల సాధన కోసం కమ్యూనిస్టులు ఐక్యంగా పనిచేయడమే పూలే జయంతి రోజున మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఐ(ఎం) నాయకులు కొండా రామకృష్ణ, మూట కొండా, గారపాటి అశోక్, చింతనిప్పు చలపతిరావు, బోడపట్ల రవీందర్, గుడిమెట్ల మోహన్‌రావు, అనుమోలు రామారావు, కొంగర సుధాకర్, షేక్ నాగుల్‌పాషా తదితరులు పాల్గొన్నారు.




## ప్రశాంతంగా ముగిసిన టెన్త్ పరీక్షలు



*కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 11*

మండలంలో మూడు పరీక్షా కేంద్రాలలో పదో తరగతి పరీక్షలు మంగళవారంతో ప్రశాంతంగా ముగిసాయి. ఇద్దరు విద్యార్థులు మినహా అందరూ హాజరయ్యారు. జడ్పిహెచ్ఎస్ కారేపల్లిలో 223 మందికి 223 మంది, ఆదర్శ పాఠశాలలో 250 మందికి 248 మంది, కోమట్లగూడెంలో 185 మందికి 185 మంది హాజరయ్యారు. 45 మంది సిబ్బందితో గత ఆరురోజులుగా మండల విద్యాశాఖాధికారి పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించారు. 613 మంది విద్యార్థులు 3 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు రాసారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పదో తరగతి పరీక్షలు ముగియపట్ల మండల విద్యాశాఖ సంతృప్తి వ్యక్తం చేసారు.

## బోనాలతో ముగిసిన గురవమ్మ జాతర

*కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 11*



మండలం పేరుపల్లి గ్రామంలో మంగళవారం అమ్మవారికి బోనాలు సమర్పించటంతో జాతర ఉత్సవాలు ముగిసాయి గత వారం రోజులుగా జాతరకు భారీ సంఖ్యలో భక్తులు హాజరై తమ మొక్కులను అమ్మవారికి చెల్లించి తీర్ద ప్రసాదాలు స్వీకరించారు. జాతరకు చివరి రోజు కావడంతో బారీ సంఖ్యలో మహిళలు బోనాలు ఎత్తుకుని శివసత్తుల నృత్యంతో అలరించారు. జంతుబలులు చేసారు. చైర్మన్ పుటా ్ట నాగేశ్వరరావు మాట్లాడుతూ వారం రోజుల పాటు జాతరకు సహకరించిన ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కమిటి ఆధ్వర్యంలో జాతర కొనసాగిందన్నారు ఈ కార్యక్రమాలలో వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, సర్పంచ్ అజ్మీర నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ బుడిగె ప్రభాకర్ సభ్యులు పాల్గొన్నారు.

## జ్యోతిరావుపూలేకు నివాళులు అర్పించిన ఎంపిలు



*వైరా, ఏప్రిల్11,ప్రభాతవార్త:*

వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి ఎంపి నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్ధసారధరెడ్డి, ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జ్యోతిరావు పూలే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. పూలే సేవలను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఉచిత అల్పాహారం పంపిణీ

*వైరా, ఏప్రిల్11,ప్రభాతవార్త:*

మాదినేని దుర్గాప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్మికులకు ఉచిత మీల్స్ అండ్ వీల్స్ ను కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్, లయన్ విడి గవర్నర్2 నంబూరి మధు ప్రారంభించారు. మాదినేని ప్రసాద్, సునీత దంపతులు అల్పాహారం అందించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ జైపాల్, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, అబ్బూరి రమేష్, బుచ్చిరామారావు, పులి కృష్ణార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాతి పిత ' సీఎం కేసీఆర్ '

## - అసెంబ్లీ ఎవడబ్బ సొత్తు .... నీ సొత్తా -నీకు ఏ పార్టీలో స్థానం లేదు ... సొంత పార్టీయే దిక్కు -పొంగులేటిపై తీవ్రంగా విరుచుకుపడ్డ ఎంపీలు నామా, రవిచంద్ర





సత్తుపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:

చచ్చుడో తెలంగాణ తెచ్చుడో అంటూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడి రాష్ట్రాన్ని సాధించుకున్న యోధుడు కేసీఆర్ అని, తెలంగాణ జాతి పితగా సిఎం కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పక్షనేత, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రలు అన్నారు.

సత్తుపల్లి తుమ్మూరు రామారావు వీధిలో మంగళవారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడుతూ ఎవరికీ తలవంచకుండా రాష్ట్రం కోసం పోరాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని ఈ తొమ్మిదేళ్ల కాలంలో పచ్చటి తెలంగాణ సీఎం కేసీఆర్ మార్చారని, ఈ తరం వారికే కాక భవిష్యత్ తరాల వారికి కూడా తెలంగాణ జాతి పితగా సీఎం కేసీఆర్ నిలిచి పోతారని నామా, రవి చంద్రలు అన్నారు. ప్రజలు పాటు పడుతున్న అలాంటి మహనీయుడిని 2016 నుంచి ఆరేళ్లపాటు ఇష్టానుశారంగా నీ స్వార్థానికి వాడుకొని ఈ రోజు పార్టీ సస్పెండ్ చేసే సరికి మతిలేని వాడిలా కేసీఆర్ని విమర్శిస్తున్నావని ఐదేళ్లపాటు ఎంపిగా ఉండి సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రజల కోసం తట్టెడు మట్టి పోసిన పాపాన పోలేదని, ప్రజల కోసం నువ్వు ఏంచేశావో ఒక్క సారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై నామా, రవిచంద్రలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 2018 ఎన్నికల దగ్గరి నుంచి ప్రతి సారి జరిగే ఎన్నికలలో

పార్టీకి వ్యతిరేకంగా నీకు నచ్చిన వ్యక్తులను గెలిపించుకోవడం చేశావు. ఇలాంటి విధానాన్ని సీఎం కేసీఆర్ చూసుకుంటూ మారుతాడులే అనుకుంటూ వస్తున్నారే తప్ప ఈ రోజు వరకు నీలో మార్పు రాకపోయేసరికి పొంగులేటిని పార్టీ సస్పెండ్ చేయకతప్పలేదని వారు అన్నారు. ఉమ్మడి ఖమ్మంజిల్లాలో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎవరూ వచ్చే ఎన్నికలలో అసెంబ్లీ గేట్ దాటనివ్వనని పొంగులేటి శబదం చేశారని, అసెంబ్లీ ఎవడి అబ్బ సొత్తు నీ సొత్తా ఎందరో మహానుభావుల్లాంటి వారు ఉపయోగించుకున్న నిలయం అని చరిత్రగల అసెంబ్లీని ధన అహంకారంతో మాట్లాడి కించపరచడం పొంగులేటికి తగదని నామా, రవిచంద్రలు అన్నారు. జిల్లా ప్రజలు ఎన్నుకొని అసెంబ్లీకి పంపించే విధానాన్ని పొంగులేటి మాత్రం ఎవరినీ గేటు తాకనివ్వనని అనడం ప్రజల తీర్పు పొంగులేటి చేతిలో ఉందని వారు ఎద్దేవా చేశారు. కేసీఆర్ బ్రతికి ఉన్నంత వరకు రాష్ట్రంలో బీఆర్ఎస్దే అధికారం అని, నీ ఆటలు సాగవు పొంగులేటిని హెచ్చరించారు. మోసం, దగాకోరు మాయ మాటలతో నీచ రాజకీయాలు చేస్తున్న పొంగులేటి నిన్ను ఏ పార్టీ వారు నమ్మి చేర్చుకోరు నీవ్వు సొంత పార్టీ పెట్టుకోవడమే దిక్కని నామా, రవిచంద్రలు సూచించారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సత్తుపల్లి నియోజకవర్గంలో నీతి, నిజాయితీగా ప్రజల మధ్య ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ మూడు సార్లు గెలిచి హ్యాట్రిక్ సాధించారని ప్రజల కోసం పనిచేసే ఎమ్మెల్యే సండ్రను తిరిగి మళ్లీ గెలిపించుకోవాలని ప్రముఖ పారిశ్రామిక వేత్త, హెటిరో డ్రగ్ అధినేత, టిటిడి కమిటీ సభ్యులు,రాజ్య సభ సభ్యులు డా. బండి పార్థసారథి రెడ్డి అన్నారు. తాను సత్తుపల్లిలో నేను ఇంటర్మీడియట్ చదువుకునే సమయంలో సైకిల్ మీద వెళ్లేవాడిని అని ఆనాడు సత్తుపల్లి అభివృద్ధికి ఆమెడు దూరంలో ఉందని, నేడు రాష్ట్రానికి అభివృద్ధిలో రోల్ మోడల్గా సత్తుపల్లి అ భివృద్ధి చెందిందని, ఇంతటి అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్తో చొరవతో ఎమ్మెల్యే సండ్ర చేశారని బండి అన్నారు. రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబంలో ఏదో ఒక పథకం రూపేనా అందుతుందని ఇలాంటి అభివృద్ధి పథకాలను అందించే ప్రభుత్వాన్ని మీరందరూ ఆశీర్వదించాలని బండి కోరారు.

ముఖ్యంగా గ్రామంకానీ, పట్టణం కానీ, రాష్ట్రం కానీ అభివృద్ధి చెందాలంటే పిల్లల్ని చదివించి ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దే బాధ్యత తల్లిదండ్రులదేనని ఆయన అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న 10 కి 10 స్థానాలు రానున్న ఎన్నికలలో మంత్రి, ఎంపీలు, ఎమ్మెల్యేలు అందరూ కలికట్టుగా పనిచేసి సాధింకుందామని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ, జిల్లా పార్టీ అధ్యక్షుడు తాత మధు అన్నారు. సత్తుపల్లి పట్టణంలో రూ. 125కోట్ల రూపాయలతో మూడేళ్లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చూశామని, ఎటెళ్లినా సీసి రోడ్లు, డ్రైన్లు నిర్మించామని, పట్టణంలో త్వరలో రూ. 50 కోట్ల తో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు అంకితం చేస్తామని ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి అధ్యక్షతన వహించిన ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేనటువంటి ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ సహాయ, సహకారాలతో రూ. 34 కోట్లతో 100 పడకల హాస్పిటల్ నిర్మిస్తున్నామని త్వరలో ప్రజలకు సేవలందించడానికి సిద్ధం చేస్తున్నామని ఎమ్మెల్యే సండ్ర ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహష్, ఆత్మ చైర్మన్ వనమా వాసు, మాజీ ఆత్మ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, ఎంపిపి దొడ్డా హైమావతి శంకర్రావు, వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, రైతు సమితి జిల్లా చైర్మన్ నల్లమల వెంకటేశ్వరరావు, డిసిఎంఎస్ చైర్మన్ ఆర్. శేషగిరిరావు, డిసిసిబి డైరెక్టర్ చల్లగుళ్ల కృష్ణయ్య, జెడ్పిటీసీ కె.రామారావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్కె. రఫి, మల్లూరు అంకం రాజు,బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్, కౌన్సిలర్లు మట్టా ప్రసాద్, షేక్. చాంద్పాషా, గ్రాండ్ మౌలాలి, వీరపనేని రాధిక బాబి, అద్దంకి అనీల్, విజయ నిర్మల, మేకల భవాని, బి.ప్రవీణ్, మల్లూరు పద్మావతి, జేవీఆర్, కిష్టారం టిబిజికెస్ ఫిట్ సెక్రటరీలు జె. శ్రీరాంమ్మూర్తి,, జి. మురళీ, గణపనేని శ్రీనివాసరావు, సంఘ నాయకులు రమేష్, చారి, బీఆర్ఎస్ పార్టీ నేతలు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

కల్లూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



మండల పరిధిలోని చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని, కల్లూరులోని ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో అదనపు కలెక్టర్ స్నేహలత, శిక్షణ కలెక్టర్ రాధిక గుప్తా మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. చెన్నూరు ప్రభుత్వాసుపత్రిలో ఆరోగ్య మహిళ కార్యక్రమంలో వైద్యులు తబస్సుమ్, అఖిల, సౌమ్య మహిళలకు ఎనిమిది రకాల ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. కల్లూరులోని ప్రాంతీయ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సిబ్బంది హాజరు పట్టికలో తప్పుల తడకలు, ఓపి రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం, రోజు వారీ కార్యక్రమాలు నిర్వహించే ప్రణాళిక జాబిత లేకపోవడం, సంవత్సరంలో మూడు ప్రసవాలు చేయడం, ప్రజలకు సేవలు అందించడంలో పూర్తిగా విఫలం కావడంతో విధుల నిర్వహణలో వైఫల్యం కావడం, కనీసం బిపి, షుగర్ పరీక్షల రిపోర్టులు సక్రమంగా లేకపోవడంతో వైద్యులు లవన్కుమార్, సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసి, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. పనితీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ఆసుపత్రి సిహెచ్సినా లేదా పిహెచ్సినా లేదా ఆర్ఎంపిల ఆసుపత్రా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ, మీపై చరర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బీరవల్లి రఘు రైతు సమన్వయ సమితి సభ్యులు లక్కినేని రఘు, ఎంపిడిఓ రవికుమార్, ఎంపిఓ వీరాస్వామి, పర్యవేక్షకులు శ్రీకర్, ఏపిఎం వెంకట రామారావు, ఎఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పది పరీక్షలు

కల్లూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని ఐదు పరీక్షా కేంద్రాలలో ఏప్రిల్ 3 నుండి 11వ తేదీ వరకు 704 మంది విద్యార్థులక 703 మంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల కల్లూరు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల కల్లూరు, గురుకుల కళాశాలలో, ఏబి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిన్నకోరుకొండిలలో పది పరీక్షలు ప్రశాంతమైన వాతావర ణంలో, అన్ని సౌకర్యాలతో ముగిశాయి. ఎస్సై రఘు పఠిష్ఠమైన చర్యలు చేపట్టారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు, సమస్య లు లేకుండా పరీక్షలు ముగిసినట్లు మండల విద్యాశాఖ అధికారి దామోదర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షలను నడిపించటంలో సహకరిం చిన సిబ్బందికి, ఉపాధ్యాయులకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సిట్ విచారణపై నమ్మకం లేదు.. సిబి సిఐడి విచారణ చేపట్టండి:గడిపల్లి



తల్లాడ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

పేపర్ లీకేజి విషయంలో సిట్ విచారణపై నమ్మకం లేదని, సిబి సిఐడి విచారణ చేపట్టాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ గడిపల్లి కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రమైన తల్లాడలో టీ-సేవ్ ఫోరం పత్రాలను ఆవిష్కరించిన అనంతరం పార్టీ మండల అధ్యక్షులు వడ్డే రామారావు అధ్యక్షతన జరిగిన విలేకర్ల సమావేశంలో కవిత మాట్లాడుతూ నిరుద్యోగులకు మాయమాటలు చెప్పి మోసం చేసి టీఎస్పీఎస్సీ సంస్థ, బీఆర్ఎస్ కుమ్మక్కై లీకేజీలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజిలో తూ తూ మంత్రంగా సిట్ విచారణ చేపట్టారని, దానిపై నమ్మకం లేదని తక్షణమే సిబి సిఐడి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ నెల 17న హైదరా బాద్ ఇందిరాపార్క్లో వైఎస్ షర్మిల చేస్తున్న దీక్షకు మద్దతు ప్రకటిం చారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జెన్నారెడ్డి నరసింహారెడ్డి, వైరా నియోజకవర్గ కోఆర్డినేటర్ ధర్మసోత్ రామ్ నాయక్, కల్లూరు మండల అధ్యక్షులు అప్పిరెడ్డి, ధరావత్ శివాజీ నాయక్, హక్కుల హరీష్రెడ్డి, స్వామి, డాక్టర్ జాని తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన పొంగులేటి అనుచరులు

## మీ వెంటే మేమంతా..





కల్లూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

మీ వెంటే మేమంతా అంటూ మండలంలో పొంగులేటి అనుచరులు మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేసిన నేపథ్యంలో కల్లూరు మండల వ్యాప్తంగా మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తూ పొంగులేటి అనుచరులు పట్టణంలోని ఓ ఫంక్షన్హాల్లో మండల పరిధిలోని 31 గ్రామపంచాయితీల నుండి అధిక సంఖ్యలో పాల్గొని రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. రాజీనామా చేసిన వారిలో సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యు లు, గ్రామశాఖ అధ్యక్షులు, రైతు సమన్వ య సమితి సభ్యులు, సొసైటి డైరెక్టర్లు ఉన్నారు. భవిష్యత్తులో పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏ పార్టీలో చేరిన, పార్టీ పెట్టిన పొంగులేటి వెంట నడుస్తామని ప్రతిజ్ఞ చేశారు. బీఆర్ఎస్ పార్టీ పొంగులేటి శీనన్నను రాజకీయ లబ్ది కోసం వాడుకుని తనతో పాటు ముగ్గురు ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకుని, 2018 సిట్టింగ్ ఎంపి స్థానం ఇవ్వకుండా వేరే వ్యక్తికి ఎంపి టిక్కెట్ ఇచ్చి అవమానపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీకి బుద్ది చెబుతామని అన్నారు. హనుమతండా సర్పంచ్ ధరావత్ మోహన్ నాయక్, పొంగులేటి, మువ్వా అనుచరుడు కాటేపల్లి కిరణ్కుమార్, యాస వెంకటేశ్వర్లు, మట్టూరు జనార్ధన్, గొర్రెపాటి రఘురాం, చంద్రుపట్ల ఎంపిటిసి కుక్క నాగమ్మ, మాజీ ఎంపిటిసి ఉబ్బన శ్రీనివాసరావు, లక్కిరెడ్డి ఏసురెడ్డి, నోటి కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, ఏనుగు సత్యంబాబు, చంపసాల వెంకటకృష్ణ, బోడిమెల్ల కృష్ణారెడ్డి, వాచ్యానాయక్ తండా నేపాల్, లక్ష్మణ్, బసవ శ్రీకాంత్, సాయి షకీల్, చెన్నూరు చంటి, కెవిఆర్, కొర్లగూడెం సొసైటి డైరెక్టర్లు, ముగ్గు వెంకటాపురం ఉప సర్పచ్, లక్ష్మీపురం సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, చెన్నూరు సొసైటి డైరెక్టర్, గ్రామ శాఖ అధ్యక్షుడు, రైతు సమన్వయ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు బాధ్యతయుతంగా పనిచేయాలి

**- మిషన్ భగీరథ అధికారులు అప్రమత్తంగా ఉండాలి...-గ్రామ దీపికలు చేతివాటం మానుకోవాలి....**

### ఎంపీపీ సామినేని హరిప్రసాద్

*ముదిగొండ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :*

వేసవి ఎద్దడి దృశ్య మిషన్ భగీరథ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ సామినేని హరిప్రసాద్ సూచించారు. మండల కేంద్రంలోని ముదిగొండ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. పలు శాఖల అదికారులు 3నెలలు కాలానికి ప్రగతి నివేదికను సభ ముందుంచారు. ఈ సందర్బంగా ఎంపీపీ మాట్లాడుతూ.... అర్‌డబ్ల్యుఎస్, మిషన్ భగీరథ, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వం వందల కోట్లు పెట్టి త్రాగునీరు అందిస్తుంటే అధికారులు గ్రామాల్లో త్రాగునీటి సరఫరాలో బాధ్యత



రహితంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. నెలలుగా భగీరథ నీరు రాకపోయినా పట్టించుకోకపోవడం లేదని ఇకనైనా పద్ధతి మార్చుకోవాలన్నారు. డ్వాక్రా మహిళలను చైతన్యపరిచి వారికి బ్యాంకు నుండి రుణాలు మంజూరు చేసే విషయంలో గ్రామ దీపికలు ఒక్కొక్క మహిళ నుండి రూ. వెయ్యి నుండి రూ. 1500లు అక్రమంగా వసూలు చేస్తున్నారని ఏపీఎం వెంకటేశ్వర్లును ఎంపీపీ ప్రశ్నించగా నా దృష్టికి రాలేదని నిజంగా ఇలాంటివి జరిగితే చర్యలు తీసుకుంటారని సమాధానం ఇచ్చారు. విద్యాశాఖ పట్ల అధిక ప్రజాప్రతినికధులు బాద్యత వ్యవహరించాలని ప్రతి నెల జరిగే పేరెంట్స్ మీటింగ్‌కు హాజరౌడంతో పాటు అప్పుడప్పుడు పాఠశాలకు వెళ్ళి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడంతో పాటు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రజాప్రతినిధులు ఏమైనా ఫిర్యాదు చేస్తే ఉన్నతాధికారులు కింద స్దాయి సిబ్బందిని వేధింపులకు గురి చేస్తున్నారని, ఇది మంచి సంస్కారం కాదన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పసుపులేటి దుర్గ, ఎంపీడీవో శ్రీనివాసరావు, డిప్యూటీ తహాశీల్దార్ డేవిడ్ కరుణాకర్, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపురంలో గందరగోళంగా ఆత్మీయ సమ్మేళనం

### భోజనాల కోసం రచ్చ రచ్చ

*వైరారూరల్, ఏప్రిల్11,ప్రభాతవార్త:*

వైరా మండలంలోని ఖానాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా మంగళవారం రూరల్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం గందరగోళంగా మారింది. ఆత్మీయ సమ్మేళనానికి జనం అత్యధిక సంఖ్యలో హాజరైనప్పటికీ ముఖ్య నేతల ప్రసంగాలు కరువయ్యాయి. కేవలం మండలస్థాయి ప్రజాప్రతినిధులు మాత్రమే ఈ ఆత్మీయ సమ్మేళనం ప్రసంగించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కార్యకర్తలు హాజరయ్యారు. అయితే ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా రావాల్సిన ఎంపిలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, బండి పార్ధసారధిరెడ్డి సకాలంలో హాజరుకాలేకపోయారు. శాసనసభ్యులు హాజరైనా ప్రసంగించకపోవడం విశేషం. నేతల ప్రసంగాలు లేని సమ్మేళనం గందరగోళంగా మారింది. భోజనాల కోసం తోపులాట జరగడంతో ఇక్కడ రచ్చరచ్చగా మారింది. భోజనాల కోసం జరగడంతో ఇక్కడ రచ్చ రచ్చగా మారింది. అయితే ముఖ్య అతిథులు నామా నాగేశ్వరరావు, బండి పార్ధసారధిరెడినడ, రవిచంద్ర 10గంటలకే



వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. ఖానాపురం గ్రామానికి నాయకులు, కార్యకర్తలు ఇంకా చేరుకోలేదని సమాచారంతో ఎంపిలు సత్తుపల్లిలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి వెళ్లారు. అనంతరం 11 గంటల సమయంలో వైరా ఎమ్మెల్యే ఖానాపురం గ్రామానికి వెళ్లారు. ఖానాపురం గ్రామంలో పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మధ్యాహ్నం ఒకటిన్నర గంటల వరకు కూడా ఖానాపురం గ్రామానికి ఎంపిలు చేరుకోకపోవడంతో నాయకులు, కార్యకర్తలు ఒక్కసారిగా భోజనాల కోసం ఎగబడ్డారు. దీంతో భోజనాలు కౌంటర్ల వద్ద తీవ్ర తోపులాట జరిగింది. భోజనాలు



పెట్టేవారు చేతులెత్తేయడంతో ఎవరికి వారే పెనుగులాటతో భోజనాలు వడ్డించుకునే దృశ్యాలు కనిపించాయి. దీంతో వైరా ఎస్సై శాఖమూరి వీరప్రసాద్‌తో పాటు పోలీస్ సిబ్బంది భోజనాల కౌంటర్ల వద్ద పరిస్థితిని చక్కగా పెట్టారు. ఎంపిలు వచ్చాక ప్రసంగించాలనుకున్న ఎమ్మెల్యే కూడా చేదు అనుభవం ఎదురైంది. ఎంపిలు రాకపోవడంతో జనాలు ఒక్కసారిగా భోజనాలకు వెళ్లడంతో ఎమ్మెల్యే ప్రసంగించకుండానే ఆత్మీయ సమ్మేళనం ముగిసింది. మధ్యాహ్నం 2గంటల సమయంలో ఎంపిలు వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం చేరుకొని భోజనం చేశారు. ముఖ్య నేతలు ప్రసగం లేకపోవడంతో సమ్మేళనంకు వచ్చిన నాయకులు, కార్యకర్తలు నిరుత్సాహంతో వెళ్లిపోయారు.

### లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలే జయంతి



*వైరా, ఏప్రిల్11,ప్రభాతవార్త:*

లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా వారి ఆధ్వర్యంలో మంగళవారం జ్యోతిరావు పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా ఆర్యవైశ్య వాసవి కళ్యాణ మండపం నందు మహాత్మా జ్యోతిరావు పూలే దేశంలో దళితులు, స్త్రీలు, ఇతర బలహీన వర్గాల వారి కోసం ఎనలేని కృషి చేశారని, పూలే విద్య ఒక సమాజం అభివృద్ధికి ఎంత ముఖ్యమో గుర్తించిన వ్యక్తి అని, మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి నేడు బడుగు జనోద్దారకుడు దేశంలోని తొలి బాలిక పాఠశాలలను ప్రారంభించిన సంస్కర్త సత్య బోధక సమాజ స్థాపకుడు కీర్తిశేషులు జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అని, ఆయన ఆశయ సాధనలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, రీజనల్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్, అబ్బూరి రమేస్, రాయపూడి నారాయణరావు, కొల్లా రాంబాబు, రాయల కృష్ణారావు, పూర్ణకంటి దాసు, ఆర్ఎంపి వెంపటి రంగారావు పాల్గొన్నారు.

### వైరా బస్టాండ్‌లో వాటర్ ఫ్రిజ్ ప్రారంభం



*వైరా, ఏప్రిల్11,ప్రభాతవార్త:*

వైరా బస్టాండ్‌లో ప్రయాణీకులు సౌకర్యార్ధం నూతనంగా వాటరర్ ఫ్రిజ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా లయన్స్‌క్లబ్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కాపా మురళీకృష్ణ, డిపో మేనేజర్ దేవదానం చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ దేవదానం మాట్లాడుతూ మధిర డిపో క్రింద ఉన్న మధిర, వైరా, తల్లాడ మూడు బస్టాండ్‌లలో వాటర్ ఫ్రిజ్ ఎయిర్‌పోర్ట్, చైర్స్, ఫ్యాన్స్ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. అలాగే త సంవత్సరం మేము అనగా లయన్స్‌క్లబ్ సభ్యులను డాక్టర్ కాపా మురళీకృష్ణను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, వుంద్రు శ్యామ్‌బాబు, లగడపాటి ప్రభాకర్, చింతోజు నాగేశ్వరరావు, తోటకూర శ్రీకాంత్, ఏపూరి రాజారావు, ఏఎస్‌వో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




### తుమ్మల విస్తృత పర్యటన - పలు కుటుంబాల పరామర్శ



*నేలకొండపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:*

మాజీ మంత్రి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం నేలకొండపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్బం గా వివిద గ్రామాలలో పలు కుటుంబాలను ఆయన పరామర్శించారు. నేలకొండపలి ్లలో అనారోగ్యంతో బాధపడుతున్న బిఆర్ఎస్ నాయకులు తలశీల రాధాకృష్ణ, ముత్తినేని వీరయ్య, కాసాని నాగేశ్వరరావు, మూటాపురం గ్రామంకు చెందిన బెల్లం పుల్లయ్యలను ఆయన పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్దితిని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ సారధ్యంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను బిఆర్ఎస్ శ్రేణులు గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు సాధు రమేష్‌రెడ్డి, జూకూరి గోపాలరావు, జొన్నలగడ్డ రవి, శాఖమూరి రమేష్, బండి జగదీష్, వెలగొండస్వామి, వెన్నపూసల సీతారాములు, మైసా శంకర్, వేగినాటి లక్ష్మీనర్స య్య, గెల్లా జగన్‌మోహన్‌రావు, చవళం వెంకటేశ్వరరావు, కొమ్మూరి నరేష్, మంకెన వెంకటేశ్వరరావు, కడియాల నరేష్, గుడిపాటి ముక్కంటి, కళ్ళెం కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి కర్నాటి భానుప్రసాదు, మండల సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిసారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

**- టీజేపీఎస్‌ఏ జిల్లా అధ్యక్షుడు సాలె ఉపేందర్**

*తిరుమలాయపాలెం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:*



రాష్ట్రవ్యాప్తంగా సుమారు 9500 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాల్లో విధులు నిర్వర్తిస్తున్నారని వారిని రెగ్యులర్ చేయాలని టీజేపీఎస్ఏ జిల్లా అధ్యక్షులు సాలె ఉపేందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులను నియమించి మంగళవారంతో నాలుగు సంవత్స రాలు పూర్తి అయిన సందర్భంగా వారిని రెగ్యులర్ చేయాలని సీఎం కేసీఆర్, ఐటీ శాఖామంత్రి కేటీఆర్, పంచాయతీరాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్‌లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చడంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతి పనులు ఎంతో విజయవంతంగా ముందుకు నడిపించడం జరిగిందని, అందులో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీలో నర్స రీలో పల్లె ప్రగతివనాలు, డంపింగ్ యార్డ్‌లు, వైకుంతథామాలు, క్రీడా ప్రాంగణాలు గ్రామాల్లో దర్శనమిస్తున్నాయన్నారు. పట్టణాలకు ధీటుగా పల్లెలను తీర్చిదిద్దటంలో రాష్ట్ర ప్రభుత్వం సఫలీకృతమైందని, ఇందులో భాగంగానే ఇటీవల కాలంలో సాధించిన జాతీయ అవార్డులలో తెలంగాణ రాష్టం అగ్రస్థానంలో నిలిచిందన్నారు. దీనికి ముఖ్య కారణమైన సర్పంచులతో పాటు పంచాయతీ కార్యదర్శుల పాత్ర అమోఘమన్నారు.

# పట్టాలు అందించేందుకు చర్యలు వేగవంతం చేయాలి

**- కలెక్టర్ వి.పి. గౌతమ్**



**ఖమ్మం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:**
జిల్లాలో అర్హులైన వారందరికీ ప్రభుత్వ ఉత్తర్వు నెం.58,59 ద్వారా పట్టాలు అందించేందుకు చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఐడీఓసీ సమావేశ మందిరంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహశీల్దార్లతో జీవో నెం.58,59 క్రింది అందిన దరఖాస్తులు, పెండింగ్ దరఖాస్తులు, తీసుకున్న చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లబ్ధిదారులకు రెగ్యులరైజ్ చేయించుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి వెంటనే చెల్లింపులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష, సర్వేల్యాండ్ రికార్డ్ ఏ.డి శ్రీనివాస్, ఖమ్మం, కల్లూరు ఆర్డీవోలు రవీంద్రనాథ్, సూర్యనారాయణ, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మం గళవాయిద్యాలు, వేద మంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.




## కులమతాలకు ప్రతీక రంజాన్

**- ఇఫ్తార్ విందు వేడుకల్లో ఏసీపీ రామోజీ రమేష్**

**ఖమ్మం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:**
కులమతాలకు ప్రతీకగా రంజాన్ పర్వదిన మాసం ఉంటుందని, అత్యంత కఠోర దీక్షతో ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు చేస్తుంటారని ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీ రామోజీ రమేష్ అన్నారు. మంగళవారం ఖమ్మం నగరంలోని అజీజ్‌గల్లీలో మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్(ఎంపీజే) ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు వేడుక జరిగింది. ఈ సందర్భంగా ఏసీపీ రామోజీ రమేష్ మాట్లాడుతూ.. సర్వమతాలు, కులాలు వారి దైవ సంభోధిలో ప్రశాంతమైన జీవనశైలిని సమాజంలో ఉండే విధంగా భక్తి భావంతో పనిచేస్తూ ఉంటారని, ముస్లిం సోదరులు తెల్లవారుజాము నుంచి తిరిగి సూర్యుడు అస్తమించే వరకు అన్నపానీయాలు సేవించకుండా దీక్షతో ఉండి అల్లాను పూజించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు రంజాన్ మాసం పవిత్రత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే జిల్లా అధ్యక్షులు ఖాసీం, ట్రాఫిక్ సిఐ అంజలి, సిఐ నాగరాజు, సుప్రీం కో-కన్వీనర్ యం.డి. సాధిక్ అహ్మద్, డ్రైవర్ల సంఘం అధ్యక్షులు హాకీం, అంబేద్కర్ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్, ఎస్ఐవో జిల్లా నేతలు, ఎంపీజే జిల్లా నేతలు పాల్గొన్నారు.

# పది పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



**ఖమ్మం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:**
పదవ తరగతి పరీక్షల నిర్వహణ సరళిని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నగరంలోని మామిళ్లగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శ్రీ వివేకానంద విద్యానికేతన్‌లలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలో కనీస మౌళిక వసతులు, సదుపాయాల కల్పన, ప్రహరీ గోడ భద్రతా అంశాలను ఆయన పరిశీలించారు. వైద్యశిబిరాన్ని పరిశీలించి వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని, సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయ్యింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా చీఫ్ సూపరింటెండెంట్‌తో సహ ఇన్విజిలేటర్లు, పరీక్షా నిర్వహణ విధులకు కేటాయించిన ప్రతి ఒక్కరినీ తనిఖీ చేసి లోనికి అనుమతించాలని,



సెల్‌ఫోన్‌ను అనుమతించకూడదని భద్రతా సిబ్బందిని ఆదేశించారు. ప్రహరీ గోడ సరిగ్గా లేనిచోట భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, అధికారులు తదితరులు ఉన్నారు.

## మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి జ్యోతిరావుపూలే

**-ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి తానాజీ**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి, నిత్యస్ఫూర్తి ప్రధాత బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి తానాజీ అన్నారు. మంగళవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. 19వ శతాబ్దంలో క్రియాశీలక, సామాజిక ఆలోచన పరులు మహాత్మ జ్యోతిరావు పూలే అని అక్షరాలను ఆయుధంగా చేసుకొని సమాజంలోని అణగారిన వర్గాలైన గ్రామస్తులు, రైతులు, కార్మికులు, మహిళలకు మానవ హక్కులను కల్పించడం కోసం జీవితమంతా పోరాడరని ఆయన అన్నారు. సమాజంలో పేరుకుపోయిన మూఢవిశ్వాసాలకు, అజ్ఞానానికి కారణమైన బ్రహ్మణ ఆధిక్యాతను కూకటి వేళ్లతో పెకిలించాలంటే విజయ్ సరైన మార్గమని నిర్ణయించుకున్న పూలే విద్య ద్వారానే సమాజాన్ని మార్చాలన్న ఆశయంతో, అణగారిన వర్గాల జీవితాల్లో అఖండ అక్షర జ్యోతులు వెలిగించి చైతన్యపరిచారని ఆయన అన్నారు. కులం పేరుతో తరతరాలుగా అణిచివేతకు గురవుతున్న బడుగు,బలహీన వర్గాలకు ఆత్మస్థైర్యాన్ని కల్పించి, వారి సాధికారత కోసం కృషి చేశారు. సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందక పోతే సమాజం అభివృద్ధి చెందదని పూలే భావించి మొదట సమానత్వం, మానవ విలువలు తన ఇంటి నుంచే ప్రారంభం కావాలని నిరక్షరాస్యులైన సహచరి సావిత్రిబాయి పూలేకు విద్యాలు నేర్పి, సఫలీకృతులైనాడు. బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పూలే చేస్తున్న కృషిని, పోరాటాన్ని, అభినందించి మనం ప్రపంచ మేధావిగా కొలిచే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పూలేను తన ఉద్యమ గురువులలో ఒక గురువుగా భావించి అసమానతలు లేని సమాజం కోసం పూలే పడ్డ శ్రమ తపన వెలకట్టలేనిదని, వారి ఆశయాల సాధన కోసం మనమందరం ఆయనని స్ఫూర్తిగా తీసుకొని ఆయన బాటలో నడవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీ అగ్రికల్చర్ భాస్కర్, మేనేజర్ ఆదినారాయణ, డిడి ట్రైబల్ వెల్ఫేర్ ఏవో ప్రమీల బాయ్, కార్యాలయంలోని వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు ఘరానా దొంగలు అరెస్టు

**-సుమారు 6 తులాల బంగారు ఆభరణాలు, ఒక ఆటో రిక్షా, ఒక మోటార్ సైకిల్ స్వాధీనం**

**భద్రాచలం క్రైం ప్రభాతవార్త:**
భద్రాచలం ఏఎస్పీ పిరతోష్ పంకజ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు భద్రాచలం పట్టణంలో, చుట్టు పక్కల మణుగూరు, సారపాక, ఖమ్మంలలో ఇంటి తాళాలు, దేవాయలం తాళాలు పగలగొట్టి దొంగతనాలు చేస్తున్నారని పక్కా సమాచారంతో భద్రాచలం ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు




చేయగా భద్రాచలం పట్టణానికి చెందిన మాలోతు విక్రమ్, బండారి సాయితేజ, సురిపాక నాగరాజులను భద్రాచలం పోలీసులు సీసీ కెమెరాల సహాయంతో పసిగట్టి చాకచక్యంగా పట్టుకొని తనదైన శైలిలో విచారించగా, భద్రాచలం పట్టణంలో చేసిన పలు దొంగతనాలు ఒప్పుకున్నారు. గతంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలలోని పలు దొంగతనాల కేసులలో అరెస్టు కాబడి జైలు శిక్ష అనుభవించి ఇటీవలే బెయిల్ పై విడుదలయ్యారు. అయినను వారి ప్రవర్తనలో ఎటువంటి మార్పు రాలేదు. ఉమ్మడి ఖమ్మం జిల్లాపోలీసుల కళ్ళుగప్పి తప్పించుకు తిరుగుతున్న దొంగలను చాకచక్యంగా అరెస్టు చేసిన భద్రాచలం పోలీసులను ఏఎస్పీ పారితోష్ పంకజ్ ఐపీఎస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం టౌన్ ఇన్స్పెక్టర్ నాగారాజు రెడ్డి, ఎస్ఐలు శ్రీకాంత్, మధుప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.